
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 07, అక్టోబర్ 2024 16 పేజీలు

16వ పేజీలో...

## గజలక్ష్మి అలంకారంలో కరుణించిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

-ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

# పచ్చటి నేలలో.. నెత్తుటి ధారలు

## రణరంగంలా మారిన రెడ్ జోన్



చర్ల ప్రభాతవార్త : కనుచూపు మేర పచ్చదనం కనిపించే దండకారణ్యం.. పక్షుల కిలకిల రాగాలు సాంప్రదాయమైన పంటలు అనాదిగా వస్తున్న ఆచారాలతో బాహ్య ప్రపంచానికి ఎటువంటి సంబంధం లేకుండా ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవనాన్ని సాగిస్తున్న ఆదివాసీ గూడాల్లో రెండు దశాబ్ధాల క్రితం అలజడి రేగింది... ఎన్నడూ చూడని కొత్తవ్యక్తులు చేతిలో తుపాకీలు పట్టుకొని పచ్చని నేలలో అడిగిడారు.. వారిని అనుకరిస్తూ మరికొందరు అడవిలో అడపాదడపా చొరబడుతున్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఇరువురి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంది. నాటి నుండి నేటి వరకు ఆదివాసీల జీవనంలో ప్రతి దినం భయం.. భయం భయం గుప్పిట్లో బతకలేక బాహ్య ప్రపంచానికి వచ్చి బతుకుసాగించలేక బతులు జీవుడా అంటూ జీవనం సాగిస్తున్నారు.

2వ పేజీలో...

- కారడవిలో.. దూసుకొస్తున్న ఖాకీ గుళ్లు
- ఉనికిపై మల్లగుల్లాలు
- వరస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల అంతర్మథనం
- ఉద్యమం సాగేదెలా
- ఏడాదిలో వంద మంది హతం
- ఉనికి లేకుండా ఊడ్చేస్తాం

**రెండేళ్లలో మావోల అంతం తప్పదు : కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

కరవమంటే కప్పకు కోసం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా తయారైంది ఆదివాసీల జీవనం.. ఛత్తీస్‌ఘఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు భద్రతా బలగాల మధ్య సాగుతున్న పోరులో ఆదివాసీల జీవనం అగమ్యగోచరంగా తయారైంది. వరస ఎన్ కౌంటర్లతో పచ్చటి నెలలో నెత్తుటి దారలు కారుతున్నాయి. భూస్వామ్య బుర్జువా కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసమే నక్సలిజం ఏర్పడింది.. దేశంలో పోరాట పంథా మార్గాన్ని ఎంచుకున్న విప్లవ పార్టీలు మావోయిస్టు పార్గీఆ అవతరించి నేటికి రెండు దశాబ్దాలు పూర్తిచేసుకుంది. మావోయిస్టు పార్టీగా అవిర్భావం చెంది ఛత్తీస్‌ఘఢ్, ఒరిస్సా, ఆంధ్ర తెలంగాణ వమారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ జార్ఖండ్ రాష్ట్రలలో ఉద్యమాన్ని



# చుక్కలు చూపిస్తున్న కూరగాయల ధరలు

- ఏది కొనాలన్నా కిలో రూ.100
- నిత్యావసరాలదీ అదే దారి
- పేద, మధ్య తరగతి బెంబేల్

పినపాక, అక్టోబర్ 06, ప్రభాతవార్త

రోజు రోజుకూ కూరగాయలు, నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు బెంబెలేత్తుతున్నారు. వాటి ధరలు చూస్తుంటే పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వల్ల కూరగాయల తోటలు దెబ్బతిని దిగుబడులు తగ్గి డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక మార్కెట్‌లో ధరలు ఆకాశన్నంటుతున్నాయి.

8వ పేజీలో...

## సారపాక ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కుమార్



16వ పేజీలో...



6వ పేజీలో...

## కాలినడకన కుగ్రామానికి కూనంనేని

- గంద్రబంధం గిరిజన పల్లె సందర్శన
- సీనియర్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ
- గ్రామస్తులతో భేటీ...
- సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

# పచ్చటి నేలలో నెత్తుటి ధారలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కొనసాగిస్తుంది. ఇరవై ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్లమల కేంద్రంగా సాగిన మావోయిస్టు ఉద్యోమం అక్కడ నిర్బంధం ఎక్కువ అవడంతో ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం షెల్టర్ జోన్‌గా భావించి ఇక్కడకు చేరుకొని ఆదివాసీలకు దగ్గరై ఉద్యమానికి కొత్త ఊపు తెచ్చారు. సుమారు రెండు దశాబ్ధాలు చత్తీస్‌ఘడ్ దండకారణ్యాన్ని షెల్టర్ జోన్‌గా చేసుకొని ఉద్యమాన్ని సాదిస్తున్న మావోయిస్టులు అక్కడ ఓ సామాంతర ప్రభుత్వాన్నే నడిపారు. ఛత్తీస్‌ఘడ్ నిక్షిప్తమైమ అపార ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని, అలా జరిగితే సహజ సిద్ధంగా ఏర్పడిన కొండలు అడవి అన్యాక్రాంతం అవుతుందని, ఆదివాసీ జీవనానికి ముప్పు వాటిల్లుతుందని, అడవులను కాపాడేందుకు, ఆదివాసీల కోసం కార్పొరేట్ శ్తులకు వ్యతిరేకంగా పోరుబాట సాగిస్తామని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పలు సందర్భాల్లో ప్రకటించింది. ఆదివాసీల మాటున మావోయిస్టులు సాగిస్తున్న మారణహోమానికి ఎందరో బలౌతున్నారని, దేశంలో మావోయిస్టుల ఉణికి లేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి పలుమార్లు వెల్లడించారు. ఇటీవల రాయ్ పూర్ కేంద్రంగా నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహించి రెండేళ్లలో మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని ప్రకటించారు. ఛత్తీస్‌ఘడ్ గత ఏడాది కాలంగా మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ప్రచ్చన్న యుద్ధం సాగుతుంది.

**-రణరంగంగా మారిన సేఫ్ జోన్**

ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోని అబూజ్ మడ్ ప్రాంతం( సేఫ్ జోన్ ) ఇప్పుడు రెడ్ జోన్‌గా మారింది. నిన్నటి వరకు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న ప్రాంతంలోకి భద్రతా బలగాల బూట్ల చప్పుడు మొదలైంది. భద్రతా బలగదాలను రాకతో నేడు ఆ ప్రాంతం అరణరంగా మారింది. మావోయిస్టు అణిచివేతే లక్ష్యంగా కేంద్ర చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కాగార్‌తో కారడిలోకి ఖాకీ గుళ్ల దూసుకువస్తున్నాయి. మావోల అణిచివేత లక్ష్యం నిత్యం కూబింగ్ చేపట్టడంతో వరసగా ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. దీమతో రెండు దశాబ్దాలుగా ప్రశాంతంగా సాగిన మావోయిస్టు ఉద్యమానికి బీటలు వాలుతున్నాయి..

**-ఉణికిపై ముళ్లగుళ్లాలు..**

రెండు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ముందుకు సాగిన ఉద్యమం నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. గడిచిన ఏడాది కాలంలో జరిగిన ఎన్ కౌంటర్‌లలో 190 వరకు మావోయిస్టులను పొగొట్టుకుంది. 794 మంది వరకు అరెస్టు చెయ్యగా సుమారు 733 మంది వరకు లొంగిపోయారు. మునుపెన్నడూ లేని విధంగా మావోయిస్టు పార్టీపై నిర్బంధం పెరగడం ఉద్యమంపై క్రమం క్రమంగా పట్టుకోల్పోతున్నామనే భావన మావోయిస్టు పార్టీలో నెలకొంది. ఈ క్రమంలో మావోయిస్టు 20 ఆవిర్భావ వార్షికోత్సవాలు వచ్చాయి. మావోయిస్టు ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి. పార్టీపై పెరుగుతున్న నిర్బందాలను ఎలా అధిగమించాలి ఉద్యమానికి కొత్త ఊపు తీసుకువచ్చేందుకు దండకారణ్యంలో సమరోత్సాహంతో వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. నెలరోజులపాటు ఈ వార్షికోత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టు ఉద్యమంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎన్ కౌంటర్ జరగడం, ఈ ఎన్ కౌంటర్‌లో 31 మందిని కోల్పోవడం మావోయిస్టులను అంతర్మధనంలో పడేసింది. ఈ క్రమంలో జరుగుతున్న వార్షికోత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు పావులు కదుపుతున్నారు. పోలీస్ కొరియర్లు నెట్ వర్క్ వాడకం వంటి వాటిలో జాగ్రత్తలు వహిస్తున్నట్లు సమాచారం..

**-ఉణికిలేకుండా చేస్తాం: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా**

రెండేళ్లలో మావోయిస్టు ఉద్యమాన్ని కూకిటివేళ్లతో పెకిలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి ఇటీవల పలుమార్లు ప్రకటించారు. తాజా ఛత్తీస్‌ఘడ్ రాయ్‌పూర్‌లో ఇటీవల జరిగిన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పైవిధంగా వాఖ్యలుచేశారు. అందుకు అవసరం అయిన నిధులను కేంద్ర బలగాలను పంపిస్తామని అన్నారు. హోం మంత్రి ప్రకటించిన కొద్దిరోజుల్లో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.. తాజా ఎన్ కౌంటర్ నేపథ్యంలో దండకారణ్యం రణరంగంగా మారింది..

# సమాజ హితవు కోరే కథా సంకలనాలు ఎంతైనా అవసరం - కె.శ్రీనివాస్

## జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ




**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

కథ..కథ నిద్రాణస్థితిలో ఉన్న మానవ సమాజాన్ని మేల్కొలిపేది, కథ మేల్కొన్న సమాజాన్ని బ్రతుకులాట పట్టించేది, కథ వ్యవస్థల దురాగతాన్ని ఎండగట్టేది, కథ అణచబడిన దాష్టికాలకు గురైన జీవితాల్ని ప్రజ్వలింపజేసేది సమాజ బాగుకోసం నిలబడేది కథ అని రవిమారుత్ ప్రారంభోపన్యాసంతో ప్రారంభమైన జాషువా సాహిత్యవేదిక ఖమ్మం -కథ 2023 పుస్తకావిష్కరణ సభకు స్థానిక జెడ్‌పి హాలు వేదికయ్యింది. గత 34 సంవత్సరాలుగా ఉత్తమ కథా సంకలనాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు పాఠకులకు అందిస్తున్న జాషువా సాహిత్య వేదిక ఖమ్మం వారు ఈ సంవత్సరం కూడా కథ 2023 పుస్తకాన్ని పాఠకులకు అందించడం కోసం స్థానిక జెడ్‌పి హాల్ నందు ఆదివారం సాయంత్రం కవి, ఆంధ్రజ్యోతి పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్‌చే పుస్తకావిష్కరణ జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కథ సమాజ జీవిత మనుగడలో ఒక భాగమయ్యిందని కథ సామాన్య మానవుని పక్షాన నిలబడి మార్గ నిర్దేశం చేసే బాసటయిందన్నారు. తాను పత్రికా సంపాదకులుగా పనిచేస్తున్నప్పటికి కథా పఠనంలో నిత్య విద్యార్థినేనన్నారు. గత మూడు దశాబ్దాలకు పైగా ప్రతి యేటా అనేక వ్యయ ప్రయాసలకోర్చి, సమాజానికి తమవంతుగా మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఖమ్మం జాషువా సాహిత్యవేదిక వారు ప్రజల పక్షాన నిలిచే కథా రచయితల కథలను సేకరించి కథా సంకలనాలుగా ముద్రించి, పాఠకులకు అందించే బృహత్తర కార్యక్రమం ఎంతో అభినందనీయమన్నారు. ఆత్మీయ అతిధులుగా పాల్గొన్న కె.శివారెడ్డి, మువ్వాశ్రీనివాసరావులు కథల విశిష్టతలను, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అనేక సంఘటలను వస్తువులుగా తీసుకొని వ్రాయబడుతున్న కథలను, వాటి ప్రభావాలను వివరించారు. కథలు ప్రజల్లో చైతన్యాన్ని, మంచి ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసేవిగా ఉండాలన్నారు. అనంతరం కథ 2023 పుస్తక సమీక్షను పి.జ్యోతి నిర్వహించారు. కథా సాహితి సంపాదకులుగా వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్‌లు వ్యవహరించారు. తదనంతరం కథ 2023 సంకలనంలోని కథా రచయితలు కుప్పిలి పద్మ, కత్తి పద్మ, బెజ్జారపు రవీందర్, పాణిని జన్నాబట్ల, అఫ్సర్, వేంపల్లె, షరీఫ్, యాజి, స్ఫూర్తి కందివనం, సుజాత, వేల్పూరి, అనిశెట్టి శ్రీధర్, డా.కె.వి.రమణరావు, దేశరాజు, సతీష్ చందర్, ఛాయ మోహన్‌బాబు, పి.శ్రీనివాస్ గౌడ్‌లు తాము రచించిన కథా నేపధ్యాన్ని వివరించారు. ఇంత మంచి కార్యక్రమానికి హాజరయినటువంటి ముఖ్య అతిథులకు, విశిష్టాతిథులకు, సమీక్షకులకు, కథా సాహితీ సంపాదకులకు, సంకలనంలోని రచయితలకు ముఖాముఖి కార్యక్రమ నిర్వాహకులకు, తానా వారికి ప్రతికా విలేకరులకు, పుర ప్రముఖులకు, శ్రేయోభిలాషులకు, హాజరయిన పుస్తక ప్రియులకు, సభికులకు, కార్యక్రమ సభాధ్యక్షులు పి.రవిమారుత్ ధన్యవాదాలు తెలియజేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారి ఆర్ధిక సహకారంతో ఈ కథా సంకలనాలను అతి తక్కువ ధరకు పాఠకులకు అందజేస్తున్నామని, పాఠకులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ప్రతి కుటుంబం ఆనందంగా జీవించడానికి జీవనశైలిలో మార్పు రావాలి

## ఆరోగ్య అవగాహన సదస్సులో కె.వై.రామచంద్రరావు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

నగరంలోని 15యోగా సెంటర్స్ సంయుక్తంగా ఏర్పడి ఖమ్మం హెల్త్ క్లబ్ ఏర్పడిన సందర్భంగా కమాన్‌బజార్ పుల్లఖండం టవర్స్ నందు ఆదివారం ఆరోగ్య అవగాహన సదస్సు వర్తక సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కే.వై.రామచంద్రరావు హాజరై ప్రసంగిస్తూ వంట ఇల్లే వైద్యశాలగా ఆహారమే ఔషదంగా అమ్మె డాక్టర్‌గా ప్రతి కుటుంబం ఆనందంగా జీవించటానికి జీవనశైలిలో మార్పులు తీసుకుని వచ్చి ఆరోగ్యకరంగా ఆహ్లాదకరంగా 125 సంవత్సరంలో అడుగుపెట్టిన పద్మశ్రీ ఆవార్డు గ్రహీత స్వామి శివానంద గురించి చెప్పినారు. మరొక వక్త డాక్టర్ పద్మ మాట్లాడుతూ ప్రతినిత్యం మంచినీళ్ల జ్యూసులు, పండ్ల రసాలతో ఎలా జీవించాలని చార్ట్ తయారు చేసుకొని మన ఇంట్లో మనం ఆరోగ్యంగా ఉండటానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు వంజా లక్ష్మినారాయణరావు, పిబి శ్రీరాములు సమన్వయకర్తలుగా ఆరోగ్య సదస్సును ప్రతి నెల మొదటి ఆదివారం ఖమ్మం పుల్లఖండం టవర్స్‌లో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సెంటర్ నిర్వహకులు నాగేశ్వరరావు, నందన్ కోటేశ్వరరావు, నరసింహాచారి, కోదండరాం, లక్ష్మి, స్వరూప మాధవిలత శ్రీనివాసరావు, వెంకన్న, గురూజీ తదితరులు ప్రసంగించారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**కొణిజర్ల అక్టోబర్ 06 ప్రభాత వార్త :**



ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి మృతి చెందిన ఘటన కొనిజర్ల మండలం సింగరాయపాలెంలో ఆదివారం చోటుచేసుకుంది. మండల పరిధిలో గల సింగరాయపాలెం గ్రామానికి చెందిన సురభి బాబు (వయసు 50) అనే గీత కార్మికుడు ఆదివారం ఉదయం సమయంలో తన ఇంటి వెనుక ఉన్న తాటి చెట్టుపైకి నిచ్చనవేసికొని ఎక్కగా ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే చనిపోయాడు. కాగా అదే సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గమనించకపోగా సాయంత్రం 5:30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు తమ ఇంటి వెనుకకెళ్ళి చూడగా అప్పటికే చనిపోయి విగత జీవుడిగా పడి ఉండడాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఉండగా చుట్టుపక్కల వారు, బంధువులు వచ్చి చూసి వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించగా, వారు వచ్చి ప్రాథమిక విచారణ జరిపి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య,కొడుకు, కూతురు ఉండగా ఇట్టి ఘటనతో కుటుంబ సభ్యులు ఇంటి పెద్దదిక్కును కోల్పోయినామని విలపిస్తూన్న తీరు చూపరును కండతడి పెట్టించింది.

# విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి

**రఘునాథపాలెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టి బాలుడు మృతి చెందిన సంఘటన రఘునాథపాలెం మండలం, పాపటపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి పాపటపల్లి గ్రామానికి చెందిన డబుల్‌బెడ్రూం ఇండ్లలో నివశిస్తున్న మిట్టపల్లి వెంకన్న దంపతులకు ఇద్దరు కుమార్తెలు, చిన్న కుమారుడు తేజ్ (16) ప్రభుత్వ పాఠశాలలో 10వతరగతి చదువుతున్నాడు. దసరా సెలవులు కావడంతో అమ్మకి సహాయంగా బతుకమ్మ పూలు తెస్తా అని చెప్పి ఉదయం 8గంటల ప్రాంతంలో



ఇంటి పక్కన ఉన్న డాబా పైకి పూలు కోస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు 11కెవి తీగలు చెట్టుకొమ్మకు తగిలి కరెంట్‌షాక్‌తో బాలుడు ప్రమాదవశాత్తు డాబా పై నుంచి కిందపడి చరణ్ తేజ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు నివశిస్తున్న వాసులు చాలా సంవత్సరాల నుంచి విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్న విద్యుత్ అధికారులకు తెలియజేసిన ఎవ్వరు కూడా పట్టించుకోలేదన్నారు. ఈ రోజు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ బాలుడు మృతి చెందాడన్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు విద్యుత్ వైర్లు ఇంటిపై నుంచి ఉన్నాయని వాటిని తొలగించాలని పలుమార్లు చెప్పిన అధికారులు పట్టించుకోలేదని మృతుని బందువులు గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో బాలుడు మృతితో విషాదచాయలు చోటుచేసుకోగా ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కార్మిక పక్షపాతి 'మొగిలిపాక'...



**- నిస్వార్థ సేవలకు నిలువుటద్దం...**
**- కార్మిక లోకానికి సుపరిచితులుగా నిలిచిన మొగిలిపాక రవి**

**కొత్తగూడెం, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:**

అసలు ఏ కార్మిక సంఘంలో పనిచేసినా కానీ కార్మిక వర్గ ప్రయోజనాలను ఎజెండాగా ఎంచుకొని ఎటువంటి స్వార్థం లేకుండా నిస్వార్థకంగా కార్మిక వర్గం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారు... సేవలకు మారుపేరుగా ఉన్నారు కొత్తగూడెం ఏరియా సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి. ఆంధ్రా అధికారుల పెత్తందారులను గడగడలాడించిన వ్యక్తి మన రవి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కార్మిక వర్గంను ఉత్తేజపర్చి ఉద్యమబాట పట్టించడంలో మొగిలిపాక ముందున్నాడు. ఆత్మహత్యలు వద్దు... బరిగే ఇరిగే వరకు కొడతాం అనే నినాదంతో సింగరేణితో పాటు ఆటో యూనియన్‌లో కూడా తన మార్క్ చూపించుకున్నారు. ఆంధ్రాలో సింగరేణి వేలకోట్ల ఆస్తులు ఉన్నాయని, వాటి కోసం ఆమరణ నిరాహార దీక్ష కూడా చేయడం జరిగింది. తెలంగాణ కోసం కూడా ఎన్నోసార్లు నిరాహార దీక్షలు రకరకాల నిరసనలు తెలియజేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్‌ఏ కూడా ఉద్యమం కోసం తెలియజేసి వారందరినీ కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొనే విధంగా చైతన్యపర్చి ముందుకు నడిపించారు. ఇటు సింగరేణిలోనే కాకుండా తెలంగాణ ఆటో డ్రైవర్లకు తెలంగాణ ప్రాముఖ్యత చాటుకున్నారు.

**- కార్మికుల పక్షపాతిగా గుర్తింపు**

తాను ఏ యూనియన్‌లో ఉన్నా కానీ కార్మికులకు అన్యాయం జరుగుతుంటే వెన్నంటే ఉండే వ్యక్తి మొగిలిపాక రవి. కార్మిక పక్షపాతిగా ఆయన అందరికీ సుపరిచితులు. సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తుంటారు. కార్మికుల వెన్నంటే ఉంటూ వారి ఆదరాభిమానాలను అందుకుంటున్నారు. సకల జనుల సమ్మెలో కార్మికులను ఉత్తేజ పర్చి విజయవంతానికి విశేష కృషి చేశారు. సింగరేణి ఆస్తులను పరిరక్షించేందుకు, ఆంధ్రాలోని ఆస్తుల పరిరక్షణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది ఆత్మత్యాగాలు, బలిదానాలు చేసుకుంటున్న క్రమంలో చలించిన ఆయన వాటి నిర్మూలన కోసం సింగరేణిలో అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించి సింగరేణి గనుల్లో సమ్మె చేయించి ఉద్యమం వేడి పుట్టించడంలో తనవంతు పాత్ర పోషించారు.

# దళారుల దందాపై విజిలెన్స్ విచారణ..?

**వార్త వరుస కథనాలపై విచారణ**

## వార్త ఎఫెక్ట్

**భూపాలపల్లి, అక్టోబర్06, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో అద్దె వాహనాల టెండర్ దక్కించుకున్న వారి నుండి దళారులు దందాను సాగిస్తున్న వైనంపై వార్త జాతీయ దిన పత్రికలో గత రెండు రోజులుగా వస్తున్న వరుస కథనాలకు స్పందించిన సింగరేణి విజిలెన్స్ విభాగంకు చెందిన అధికారులు ఆదివారం విచారణ చేపట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సింగరేణిలో దళారుల దందా, జీఎం కార్యాలయం కేంద్రంగా దళారుల దందా అనే శీర్షికన రెండు రోజులుగా వార్త కథనం వెలువడింది. ఈ విషయంలో ఆదివారం సింగరేణి విజిలెన్స్ కు చెందిన అధికారులు భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో విచారణ చేపట్టారు. అద్దె వాహనాల టెండర్‌లు దక్కించుకున్న భూనిర్వాసితుల నుండి దళారులు రూ. 30 వేల చొప్పున వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ కు చెందిన అధికారులు ఆదివారం స్వయంగా విచారణ కొనసాగించినట్లు సమాచారం. టెండర్‌దారులైన నిర్వాసితులను నేరుగా కలసి దళారులకు ఇచ్చిన డబ్బుల విషయంలో ఆరా తీసినట్లు తెలిసింది. ఈ క్రమంలో కొంత మంది నిర్వాసితులు తమ ఫోన్ ఫే నుండి డబ్బులను దళారులకు పంపినట్లు వెల్లడించగా, మరి కొంత మంది



నేరుగా దబ్బులను అందజేసినట్లు చెప్పినట్లు తెలిసింది. విజిలెన్స్ కు చెందిన అధికారులు స్వయంగా నిర్వాసితుల ఇండ్ల వద్దకు పోయి విచారణ జరిపినట్లు సమాచారం. ఈ విషయంలో సింగరేణి ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి విచారణ జరపాలని విజిలెన్స్ ను ఆదేశించినట్లు తెలిసింది.

# లారీల అతివేగమే ప్రమాదాలకు కారణమా..?

**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త**

రోడ్డు మీదికి రాఅలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని రావలసిన పరిస్థితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగుతుంది, వివరాల్లోకి వెళితే..భూపాలపల్లి ప్రదాన జాతీయ రహదారిపై వెళ్తున్న కోడ్ ట్రాన్స్పోర్ట్, ఇసుక లారీలు మేమంటే మేము అన్న విధంగా మూడు వరసలతో ప్రధాన రహదారిపై అధిక స్పీడుతో పోటీపడుతున్న సందర్భాలు కొనసాగుతున్నాయి. జిల్లాకేంద్రంలో రోజుకు ప్రమాదాలతో రహదారి నెత్తురిలుతున్నాయి. అదివారం జయశంకర్ బొమ్మ వద్ద సింగరేణి కార్మికుడు తన టూవీలర్ వాహనంపై రోడ్డు దాటుతుండగా అతనిపైకి టిఎస్07 యుఈ8879 లారీ అధిక స్పీడ్తఓ కార్మికుడికి బైక్‌పైకి వెళ్లింది. దాంతో అప్రమత్తమైన కార్మికుడు వెంటనే బైక్‌పై నుండి దూకగా బైక్ లారీ కిందికి వెళ్లింది. కార్మికుడికి స్వల్ప గాయాలు కాగా స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు.

## నేరాలు-దారుణాలు

### అతివేగం త్రిల్ ఇస్తుంది... కానీ కిల్ చేస్తుంది...

**- అతివేగంతో నడుపుతున్న వాహనాలను మఫ్టీలో ఉండి చెక్‌పెట్టిన ట్రాఫిక్ ఎస్సై నరేష్**
**- యువకుల్లో మార్పు వచ్చేంతవరకు తన తీరు మారదు**
**- ట్రాఫిక్ నియంత్రణలో రాజీపడని ట్రాఫిక్ ఎస్సై నరేష్**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:**

ప్రజలు ఎక్కువగా రద్దీ ఉండే ప్రాంతాల్లో ఎలాంటి ప్రరమాదాలు చోటుచేసుకోకుండా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ మఫ్టీలో ఆదివారం కొరడా జులిపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ట్రాఫిక్ నిబందనలను ఉల్లంఘించి అతివేగంతో వాహనాలు నడిపే యువతను ప్రమాదకరమైన సెల్ఫోన్‌తో డ్రైవింగ్, వాహనాలకు



అమర్చుకున్న సైలెన్సర్ల ద్వారా వింత శబ్దాలతో యువత నడుపుతున్న వాహనాలను తనదైన శైలిలో అదుపులోకితీసుకున్నారు. కొత్తగూడెంలో ట్రాఫిక్ కంట్రోల్‌లో భాగంగా గడిచిన నాలుగు రోజుల వ్యవధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఎస్సై నరేష్ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించి రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలను నడుపుతున్న వాటిని అదుపులోకి తీసుకొని వాటిపై ఉన్న జరిమానాలను విధిస్తూ ముందస్తు హెచ్చరికలను జారీ చేస్తున్నారు. ఇప్పటికే కొత్తగూడెంలోని ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్న ప్రజలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ కష్టాలు లేకుండా తొలగించడంతో పలువురు ట్రాఫిక్ సిబ్బందిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై నరేష్ పిలుపునిచ్చారు.

### పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**జూలూరుపాడు, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:**



పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం జూలూరుపాడులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పాపకొల్లు గ్రామానికి చెందిన పావురాల వెంకటేశ్వర్లు (50) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరండాలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకొని పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఆపీ పనికి వెళ్తున్న వెంకటేశ్వర్లు ఒంటరివాడు. అతనికి భార్య, పిల్లలు ఎవరు లేరని, మద్యం మత్తులో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ మల్లయ్య తెలిపారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కృతజ్ఞతలు

**తిరుమలగిరి 06 ప్రభాతవార్త**

తిరుమలగిరిలోని తొండ గ్రామ పరిసర ప్రాంతంలో సుమారు 20 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాష్ట్రంలో మంజరైన 19 స్కూళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఒక స్కూల్‌కు మంజూరు కావడానికి కృషి చేసిన మందుల సామెల్, మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ వల్ల ఈ ప్రాంత పేద విద్యార్థుల బంగారు భవిష్య త్తుకు పునాదులు ఏర్పడ్డాయని కొనియాడారు. ఈ స్కూల్ ద్వారా కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం హర్షనీయమన్నారు.




## అమ్మవారి సేవలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా భద్రాచలం అశోక్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ అమ్మవారి మండపాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీపాలంకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎం.డీ.నవాబ్, రత్నం రజనీకాంత్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, జమీర్, ఆలయ కమిటీ సభ్యులు పితాని భాను, కల్లూరి బాను, సతీష్, దుర్గ, జావిద్, రాము, శ్రీరామ్, పవన్, పిటర్, సాయి, కాలనీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టికు ఘనస్వాగతం పలికిన పొదెం

**-భట్టి అపార అనుభవం**

**రాష్ట్ర అభివృద్ధికి సోపానం అంటూ ఉద్ఘాటన**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రయత్నంలో భాగంగా అమెరియా, జపాన్ తదితర రాష్ట్రాల్లో పర్యటించి విజయవంతంగా తన పర్యటనను ముగించుకుని స్వరాష్ట్రానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొచ్చే విధంగా మల్లు భట్టి విక్రమార్క విదేశాల్లో పర్యటించి అక్కడి ప్రభుత్వ పెద్దలను కలిసి ప్రయత్నాలు చేయడం శుభసూచికమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క అపార అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని తీర్చి దిద్ది తెలంగాణ రాష్ట్రాన్ని సుసంపన్నమైన రాష్ట్రంగా ఆవిర్భవించేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నిస్తున్న తీరు ఆదర్శప్రాయం అన్నారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తూ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని పొదెం వీరయ్య హర్షం వ్యక్తం చేశారు.

## లో వోల్టేజీ సమస్య పరిష్కరించాలి

**-మట్టా వెంకటేశ్వర్లు డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని తూరుబాక ప్రాంతంలో లోవోల్టేజీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీపీయం పార్టీ రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ తూరుబాక 7వ శాఖ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహాసభలో మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ... తూరుబాక ప్రాంతంలో నిత్యం కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, లోవోల్టేజీ సమస్య బాగా ఉందని, వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. తూరుబాక గ్రామంలో కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇల్లులు ప్రారంభానికి నోచుకోక శిథిలావస్థలో ఉన్నాయని, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూంలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, బొల్లి సూర్యచంద్రరావు, కుమ్మరికుంట్ల సాంబశివరావు, బొల్లి నాగేశ్వరరావు, సాయిబాబు, నాగిరెడ్డి, ప్రమీలా, కన్నెబోయిన రమణ, కందుల నర్సింహారావు, అజ్మీర రాము, మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భద్రాచలంరూరల్, ప్రభాతవార్త :



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2008 - 2010వ బ్యాచ్ బీపీసీ బీజెడ్‌సీ, ఎస్‌టీసీ గ్రూప్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 14 యేళ్ళ అనంతరం ఆనాటి విద్యార్థులంతా ఒక్కచోట చేరి గత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. పూర్వ విద్యార్థులు కళాశాల ప్రగతికి తమ వంతు సహకారంగా నిలవాలన్నారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన సుదీర్ఘమైన చరిత్ర భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమళ్ల బాలయోగి, కెమిస్ట్రీ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు, కార్యక్రమ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరి నరేష్ పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకారంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం

భద్రాచలంరూరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. అదేవిధంగా మండప కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవీగా దర్శనమిచ్చిన శ్రీకనకదుర్గమ్మ తల్లి

భద్రాచలంరూరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు ఆదివారం భక్తులకు అన్నపూర్ణదేవీగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అదేవిధంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యాన్నదానం జరపడం విశేషం. కావున ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**-ఆటో డ్రైవర్లు ధృవపత్రాలను తమ వెంట ఉంచుకోవాలి**

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా అందరూ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వివిధ ప్రదేశాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సరైన ధృవపత్రాలు లేని వాహనాలను ఆపి వెంటనే చలానా విధిస్తున్నారు. అంతేకాకుండా నెంబర్ ప్లేట్‌లేని ద్విచక్రవాహనాలను, ఆటోలను ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించి నెంబర్ ప్లేట్‌లను విధిస్తున్నారు. గత రెండు రోజులుగా సుమారు 40 ఆటోలను గుర్తించి ఆటోలకు నెంబర్‌లను ఏర్పాటు చేసి, డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మధుప్రసాద్ మాట్లాడుతూ .. వాహనదారులందరూ తమ వెంట సరైన ధృవపత్రాలను ఉంచుకోవాలని, తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలని పాటించాలని, ఈ స్పెషల్ డ్రైవ్‌లు నిర్విరామంగా కొనసాగుతుందని తెలియజేశారు. నిబంధనలను అతిక్రమించిన వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీలలితా బాలత్రిపురి సుందరిదేవిగా అమ్మవారి దర్శనం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గం పహాడ్ మండలంలోని సారపాకలో సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం శ్రీకనకదుర్గ అమ్మవారు శ్రీలలితా త్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలకు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. మండపం వద్ద సుమారు 1800ల మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, కమల్‌సాహు, కోశాధికారి కే.గోపి, కిషోర్, సభ్యులు సిలువేరు వీరాంజనేయులు, అంకిరెడ్డి, సుంకు శశాంక్, భూమ చంద్రశేఖర్, సుంకు వాసు, దార్రాజు, రవితేజ, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావు సాగర్ ప్రాజెక్టు ఆక్రమణకు గురి

**- అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు**
**- కమీషనర్‌ను కలిసిన కనికరించడం లేదంటున్న గిరిజన సొసైటీ అధ్యక్షుడు పొన్ల లక్ష్మయ్య**

*చంద్రుగొండ, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలం సీతయ్యగూడెం గ్రామం ఆనుకొని ఉన్న వెంగళరావు సాగర్ ప్రాజెక్టు శకం ఆక్రమణకు గురైంది. ప్రాజెక్టుకు ఆనుకొని ఉన్న కొందరు గిరిజన నేతలు ప్రాజెక్టు శకం భూములను సుమారు 150 నుంచి 200



ఎకరాల్లోపు ఆక్రమణకు గురైనట్లు గిరిజన మత్స్యశాఖ సొసైటీ మండల అద్యక్షుడు పొండ్ల లక్ష్మయ్య తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... మండలానికి గుండెకాయ లాంటి వెంగళరావు ప్రాజెక్టు సాగర్‌ను 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గిరిజనులు, మండల ప్రరజల అభివృద్ధి కోసం 403 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టను నిర్మించి 1978లో అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రాజెక్టు భూములపై కొందరు గిరిజన నేతలు కన్నెసి



ఆక్రమించుకుంటున్నారని, దానిలో వరి , పొగాకు,. శనగ మరికొన్ని ఇతర పంటలు సాగు చేసుకుంటున్నారని, ముందుగా ఇరిగేషనన ఏఈ, డీఈ అదే విధంగా చంద్రుగొండ తహసీల్దార్, ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్‌కు ఆఖరికి భాగ్యనగరం వెళ్లి కమిషనర్‌కు కూడా ఆక్రమణపై వినతిపత్రం అనందజేసినా కనికరించలేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఆ ప్రాజెక్టుని నమ్ముకొని చెరువులోనే చేపలు అమ్ముకొని సుమారు వంద గిరిజన కుటుంబాలు పైగా జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికే సుమారు 150 ఎకరాల నుంచి 200 ఎకరాల లోపు ఆక్రమణకు గురైంది. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి ఆక్రమణకు గురైన భూములను ప్రాజెక్టును తిరిగి తెచ్చేలా చూడాలని వేడుకున్నారు. ఎరువులో సేద్యం చేస్తున్న కొందరు గిరిజన నేతలకు ఇది చెరువు భూములు అని చెప్పినా వినకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఆఖరికి వారు సైతం గిరిజన నేతలు ఇస్తున్న మామూళ్లకు తమపైనే కేసులు పెట్టి బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ఇదేకాకుండా కొందరు రాజకీయ నాయకులు దీనిలో తలదూర్చి బెదిరింపులు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికితోడుగా గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు అలుగు గండిపడి నీటి ప్రవహానికి చేపలు నెట్టు వలలు ఇతర సామాగ్రి కొట్టుకుపోయి మరింత నష్టపోయామని పలువురు తెలిపారు.

**- కరుణించబోతున్న కమిషనర్...**

మరో రెండు మూడు రోజుల్లో వెంగళరావు ప్రాజెక్టును కమిషనర్ పరిశీలించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు అలుగు గండి పడి ప్రాజెక్టులో నీరు నిల్వ లేకపోవడం రైతులు, గిరిజన కష్టాలను తెలుసుకొని ప్రాజెక్టు మరమ్మతులు గాను పూర్తి ంచనా వేసి నిధులు మంజూరు చేసి వెంగళరావు సాగర్ ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకురాబోతున్నట్లు సమాచారం. అదే విధంగా ఆక్రమణకు గురైన భూములను పరిశీలించి సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోతున్నట్లు తెలుస్తోంది.

# సింగరేణి నికర లాభాల్లో వాటాను వెంటనే చెల్లించాలి

**- రూ.2412 కోట్లలో లాభాల వాటాను వెనక్కి తీసుకోవాలి**
**- రూ.4701 కోట్లలో వాటాగా 33 శాతం ఇవ్వాల్సిందే**

*రుద్రంపూర్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన రూ.4701 కోట్ల నికర లాభాల నుంచి సంస్థ విస్తరణ పెట్టుబడులకు రూ.2289 కోట్లు కేటాయించి మిగిలిన రూ.2412 కోట్ల నుంచి 33 శాతం రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటించిన విధానాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమానికి టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ,



ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు ఏరియాల ఉపాధ్యక్షులు ప్రసంగించారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సింగరేణి సంస్థకు గణనీయమైన లాభాలు తెచ్చి పెట్టిన కార్మికులను కాంగ్రెస్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని, చేతిలో పాలన ఉంది కదా అని ఇష్టానుసారంగా చేస్తూ కార్మికులను నష్టపర్చడం సరికాదని అన్నారు. కార్మిక ఓట్లతో గెలిచిన కార్మిక సంఘాలు వారి పైరవీల కోసం కాంగ్రెస్ పాలనకు వంతపాడుతూ కార్మికులను మోసం



చేశాయని ఆరోపించారు. దసరా పండుగను పురస్కరించుకొనరి ఇస్తున్న అరకొర లాభాల వాటాను సహించబోమని మొత్తం నికర లాభాల్లో వాస్తవిక లాభాలను కార్మికులకు చెల్లించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంను వదిలిపెట్టేది లేదని అన్నారు. కొత్తగూడెం రీజియన్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్, నాగెల్లి తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం

**- రేపు జిల్లా కేంద్రంలో నిరసన**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

పాలస్తీనా ప్రజలకు అండగా, ఇజ్రాయేల్ దుశ్చర్యలను భారత సమాజం ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన వామపక్షాల సంయుక్త సమావేశంలో నాయకులు మాట్లాడారు. పాలస్తీనా ప్రజలపై మారణహోమం రోజురోజుకు తీవ్రతరం అవుతోందని, ఏడాదిగా వందలాది మంది పాలస్తీనా ప్రజలు మృత్యువాత పడుతున్నారని అన్నారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయేల్ రాజ్యహింస విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విస్తరణ వాద స్వబావాన్ని సంతరించుకున్న ఈ దాడులను ఖండించాలని, పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి ప్రపంచ దేశాలు అవిశ్రాంతంగా అలుపెరుగని పోరాటం చేయాల్సి న అవసరం ఉందని అన్నారు. కొత్తగూడెంలో జరిగే నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, అన్నవరపు కనకయ్య, కందగట్ల సురేందర్, సతీష్, గౌని నాగేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, వంగా వెంకట్, భూక్యా రమేష్, మోత్కూరి మల్లికార్జున్‌రావు, రత్నకుమారి పాల్గొన్నారు.

**ఎస్సైకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

జూలూరుపాడు, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:

సబ్ ఇన్‌స్పెక్టర్ బానోత్ రాణాప్రతాప్ జన్మదిన వేడుకలు ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే మాలోత్ రాందాసే నాయక్ ఎస్సైకి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడి నరసింహారావు, కృష్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.,




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పేదల సమస్యలపై పోరాడేది సీపీఎం



*చంద్రుగొండ, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

పేద ప్రజల సమస్యలపై పోరాటాలు చేసేది సీపీఎం పార్టీయేనని ఆ పార్టీ మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి అన్నారు. మండలంలోని గుర్రాయిగూడెం గ్రామంలో పార్టీ గ్రామశాఖ మహాసభ ఆదివారం జరిగింది. తొలుత పార్టీ అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు. దారిద్రం దిగువకు పేదలు బతుకులు రోజురోజుకు దిగజారుతుంటే మరోవైపు బడాబాబులకు కేంద్రం కోట్లాది రూపాయలు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ కార్యదర్శి తూరుపాక శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఈ సభలో ఆ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కాక సీత, విప్పర్ల వెంకటేశ్వర్లు, రాయి రాజా, శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, వీరస్వామిలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఇప్పటి వరకు ప్రజల సమస్యలు ఎన్ని పరిష్కరించారు.?

**- సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చి తర్వాత కొత్తగూడెం కలెక్టరేట్ ప్రజావాణిలో ఇప్పటి వరకు ప్రజల సమస్యలు ఎన్ని పరిష్కరించారని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని వాటికి ఎన్ని పరిష్కారాలు చూపారో అధికారులు ప్రజలకు, మీడియాకు ప్రకటించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రశ్నించారు. ప్రజావాణిలో ధరఖాస్తులు అందుతున్న ధరఖాస్తులకు ప్రతీ ఫిర్యాదుకు ఫిర్యాదు చేసుకున్నట్లుగా ఫిర్యాదుదారుడికి మెసేజ్ పంపించాలని, వారు ఇస్తున్న ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారు తెలియజేయాలని, అధికారులు చెప్పిన విధంగా సమస్యలు పరిష్కరించకపోతే ఏం చేఉయాలో ఫిర్యాదు దారుకు అధికారులు వివరించాలని ప్రజావాణి పేరు గొప్ప ఊరు దిబ్బలాగా అనిపిస్తుందని, ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం వైపు అధికారులు చొరవ చూపాలని కోరారు.

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్, ఎన్నికలు



ఆదివారం జరిగాయి. కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్‌గా చీకటి కార్తీక్, అధ్యక్షుడిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా కే. స్వాతిముత్యం, ట్రెజరర్‌గా కూరాకుల నరేష్, వైస్ ప్రెసిడెంట్‌గా లేళ్ల వెంకటరెడ్డి, పాస్‌నెట్, పర్సా వెంకటేశ్వరరావు, సారేపల్లి శేఖర్, కాటంరెడ్డి స్టీఫెన్, జాయింట్ సెక్రటరీలుగా మోదుగు జోగారావు, ఈసం లక్ష్మీనారాయణ, రిరాం, రాంబాబు, కొప్పుల సుజాత, వెంకటేశ్వర్లు, హాతీరాం, రాంబాబు, దీప్లా, జంపయ్యను ఎన్నుకున్నారు.

# పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించండి

**- కార్పోరేషన్ పేరుతో నాటకాలు ఆపండి**

**- కుంటుపడిన పాల్వంచ అభివృద్ధి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా**

*పాల్వంచ, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం, పాల్వంచ జంట నగరాలుగా చేస్తామంటున్నారు... కానీ ఎవరి కోసం జంట నగరాలుగా చేస్తారు... మీ మాటలు ఎలా ఉన్నాయంటే అమ్మకు గాజులు కొనివ్వని వాడు పిన్నమ్మకు పట్టుచీరె కొనిస్తా అన్నట్లుగా ఉంది.,.. పాల్వంచలో మున్సిపల్ ఎన్నికలు జరపకుండా కార్పొరేషన్ చేస్తామనడం హాస్యాస్పదం... చిత్తశుద్ది ఉంటే పాల్వంచ మున్సిపాలిటీకి యుద్ధ ప్రాతిపదికన ఎన్నికలు జరిగేలా చూడాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ నాయకుడు ఎన్నికల్లో పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ, వాగ్దానం చేయడం, తీరా



గెలిచాక ఆ దిశగా ఆలోచన చేయకపోవడం పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు. గ్రేడ్ 2 మున్సిపాలిటీగా ఏర్పడి ఇన్ని సంవత్సరాలు ఉన్న ఓట్ల రూఉపాయల ఆదాయం సమకూరుస్తున్నా కానీ ప్రజల ఆరోగ్యాలకు ప్రధానంగా కావాల్సిన డంపింగ్ యార్డు కోసం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. డంపింగ్ యార్డుకు వెళ్లే వాహనాలు స్థానికులు నిలిపివేయడం జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని, ఎన్ని అడ్డంకులు వచ్చినా చెత్తను తరలిస్తున్నారని, కానీ వాళ్లకు జీతాలు అందడం లేదన్నారు. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరులో ఇచ్చిన విధంగా పాల్వంచలో కూడా స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్‌రావు, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, గుగులోత్ వెంకటేష్, టంగు శ్రీను, వాసు, పసుపులేటి రాజేందర్‌లు పాల్గొన్నారు.

# కాలినడకన కుగ్రామానికి కూనంనేని

**- గండ్రబంధం గిరిజన పల్లె సందర్శన**

**- సీనియర్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ**

**- గ్రామస్తులతో భేటీ... సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ**

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

రెండు కిలోమీటర్ల మేర కాలినడకన... మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టర్‌పై ప్రయాణించి గండ్రబంధం గ్రామాన్ని కొత్తగూడెం నియోజకవర్గ



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





చేరుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట పంచాయతీ పరిధిలో ఉన్న గండ్రబంధం గ్రామం మారుమూల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి తాటి రాధమ్మ భర్త, సీనియర్ కార్యకర్త తాటి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందారు. అతని సంస్మరణ సభకు హాజరైన కూనంనేని కటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గ్రామస్తులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... గండ్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో తిరోగమిస్తోందని, గ్రామస్తుల గోడు పాటించుకోలేదని, గండ్రబంధం అని ఒక గ్రామం ఉందన్న విషయాన్ని విస్మరించి నిర్లక్ష్యం చేశారనార్నరు. కిన్నెరసాని రెండు వాగులకు మద్ధ్యలో గ్రామం ఉండటం వల్ల ప్రతీయేటా గ్రామం ముంపునకు గురవుతోందని, ఈ గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోని తరలించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రామం తరలింపు వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఒడల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, కంటెం సత్యనారాయణ, దేవరగట్ల రాంబాబు, జోగా రాజబాబు, లక్ష్మీనారాయణ, రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ వారి మందిరంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రులు





*చుంచుపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

మండలంలోని బాబూక్యాంప్ (చిన్నక్యాంప్) లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి మందిరంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మూడో రోజు వేదమాత గాయత్రిదేవీ అలంకరణలో అమ్మవారు బ ˎ ˊ క ˊ ౨ ౖ ల క ˊ ౨ దర్శనమిచ్చారు., ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు దేవీనవరాత్రులు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. స్థానిక భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

## పశువులను ప్రధాన రహదారిపై నిర్లక్ష్యం వదిలేయకండి

**- ఎస్సై రాణా ప్రతాప్**



*జూలూరుపాడు, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

మండలంలోని పశువుల యజమానులు, రైతులు తమ పశువులను రాత్రి సమయాల్లో రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక్కోసారి వేగంగా వెళ్లే వాహనాలు పశువులను ఢీకొట్టడం వల్ల ప్రమాదానికి గురవుతున్నాయని జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ సూచించారు. మూగజీవాలు కూడా మృత్యువాత పడుతున్నాయని, ఒకవైపు మూగజీవాలు ప్రాణాలు పోవడం, మరోవైపు వాహనాలు ప్రమాదానికి గురికావడం, వాహనదారులు, ప్రయాణీకుల ప్రాణాలకు అపాయంగా మారుతుందని, పశువుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. తమ పశువులను రోడ్లపై వదిలేసి నిర్లక్ష్యం వ్యవహరించడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. ం డ ˊ ల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్‌రోడ్, పాపకొల్లు క్రాస్‌రోడ్, వినోభానగర్, జూలూరుపాడు, వెంగన్నపాలెం, సాయిరాంతండా, దండుమిట్ట తండా, పడమటి నర్సాపురం, మాచినేనిపేట తండా, కొమ్ముగూడెం గ్రామాలకు చెందిన రైతులు తమ పశువులను రహదారులపై వదిలివేయవద్దని, అలా వదిలిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## పెద్దమ్మగుడిలో వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

**- శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**





*పాల్వంచ టౌన్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాల్గవ రోజు రుత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాత:కాలార్చన, శ్రీలక్ష్మీగణపతి





అనుష్టానం, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్తమన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. నాల్గవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ లలిత త్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. సోమవారం నాడు అమ్మవారు మంగళగౌరీ దేవిగా దర్శనమివ్వనున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



*ములకలపల్లి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం ములకలపల్లి మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని సీతారాంపురం పంచాయతీ అన్నారం గ్రామంలో పొడియం నారాయణ ఇటీవల మరణించగా ఆదివారం జరిగిన నారాయణ దశదిన కార్యక్రమంలో మెచ్చా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అక్కడ నుండి మూకమామిడి పంచాయతీ మగరాలగుప్ప గ్రామంలో గడ్డం వీరమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మెచ్చా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, కీసరి వెంకటేశ్వర్లు, గడ్డం నతానిల్, గడ్డం భవాని, గంగవరపు సుధాకర్, తాటి రవి, భూక్యా ధర్మ, బొర్రా సుధాకర్, సాడె శ్రీను, శివయ్య, రాజారావు, దుర్గారావు, రామకృష్ణ, వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగపూట పరగడుపేనా....

**- ఆకాశాన్నంటుతున్న ధరలు**
**- 'సెంచరీ' కోసం పరుగులుపెడుతున్న కూరగాయలు**
**- 'మాంసం' ధరలకూ రెక్కలు**
**- మద్యతరగతి జీవుల్లో కనపడని పండగసందడి**

***తుఫాను ప్రభావపు పరిస్థితులను ఆసరాగా చేసుకున్న వర్తక,వ్యాపార,ఉత్పత్తిదారులు పండుగ సీజన్‌ను క్యాష్‌చేసుకోవాలనున్న ఆలోచనలకు పదును పెట్టడంతో మార్కెట్లో నిత్యావసరాలకు రెక్కలొచ్చాయి.. ప్రత్యక్షంగా నష్టాన్ని చవిచూసిన రైతాంగం కూడా రూపాయి వెనుకేసుకోవాలని చూడడంతో తుఫాన్‌ప్రభావం పడని ప్రాంతాల నుండి వచ్చే కూరగాయల ధరలు అమాంతం వందనోటువైపు పరుగులు పెడుతున్నాయి...అన్నీపెరుగుతుంటే అసలు పండుగకు'ముక్క' రుచి చూపే మేమెందుకు పెంచకూడదనుకున్న ఫౌల్ట్రీ యాజమాన్యాలు, ఫిషరీస్,మాంసం విక్రయదారులు కూడా ధరల మసాలాలను జోడించడంతో సామాన్యజనజీవనం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది... దసరాపండుగ సరదాలతో పిండివంటలతో కొత్త జంటలు,చుట్టాల సందడితో సాగాల్సిన పండుగరోజులు జిహ్వారుచికి దూరంగా కడుపుచంపుకునే పరిస్థితులు నెలకొన్నాయి...***



మధిర,అక్టోబర్6ప్రభాతవార్త

తెలంగాణా పల్లెల్లో,పట్టణాల్లోనే కాదు తెలుగురాష్ట్రాల్లో దసరా పండుగ వచ్చిందటే ఆడబిడ్డల బతుకమ్మల ఆటపాటలు, సెలవులరోజుల్లో ప్రత్యేక ఆహ్వానాలతో వచ్చే బంధువులు,కుటుంబసభ్యులతో ప్రతిలోగిలి సంతోషాలను పంచుకునేందుకు సిద్దమవుతుంది. దీనికి ఈఏడాది పరిస్థితులు ప్రతిబంధకాలుగా మారాయి. మార్కెట్లో మండుతున్న నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయలు, మాంసం ధరలు రోజురోజుకు నియంత్రణలేకుండా పెరిగిపోతుండడంతో సామాన్య మద్యతరగతి కుటుంబాల్లో కనీసం పప్పుతో కడుపునిండా తినే పరిస్థితి లేకుండా పోతోందన్న ఆవేదనలు వెలువెత్తుతున్నాయి. ప్రధానంగా వంటనూనెల ధరలు 20నుండి 30శాతంకు పైగా పెరిగిపోవడంతో నిన్న మొన్నటివరకు రూ.110-150లలోపు లభ్యమైన పామాయిల్,ఇతర బ్రాండెడ్ నూనెల ధరలు రూ.160నుండి 185లకు చేరడంతో పాటు కందిపప్పు, ఇతర పప్పుల ధరలకు రెక్కలొచ్చాయి. ఇతర నిత్యావసర వస్తువుల ధరలతో పాటు అల్లం,వెల్లుల్లి చేతిలో ఉన్న రూపాయలకు అందకుండా పోతూనే ఉన్న పరిస్థితి గడిచిన నెలరోజులకు పైగా కొనసాగుతూనే ఉంది.

### 'సెంచరీ'కి పరుగులెడుతున్న కూరగాయలు :

మార్కెట్‌లో రారాజుగా ఉన్న టమాట పంటల సాగుకు ఎక్కడా నష్టం లేకున్నా దిగుమతికి ఏర్పడిన ఇబ్బందులు, రైతులతో వ్యాపారవర్గాలకు మద్యనెలకొన్న మార్కెట్‌ధరల సమన్వయలోపం ప్రజలకు టమాటతో పాటు కూరగాయలు అందకుండా పోతున్న పరిస్థితి. ఇప్పటికే వందరూపాయలకు చేరువైన టమాటతో పోటీ పడి ఇతర కూరగాయలు కూడా కిలో



రూ.60కి పైగానే ఉండడం, హోల్‌సేల్ మార్కెట్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉండడంతో కూరగాయల మార్కెట్‌లోకి అడుగుపెట్టాలన్నా జేబులు తడుముకోవాల్సిన పరిస్థితిలో ప్రజలున్నారు. ఇక ఉల్లిధర కొనుక్కుని కోయకుండానే కన్నీరు పెట్టిస్తున్నది, ఆలుగడ్డలు అంతే. ఇక ఏదైనా చవుకగా దొరుకుతున్నాయంటే అవి ఆకుకూరలే.

"మాసం ముక్కకు ముఖం వాయడమేనా : పండుగ రోజు పిండివంటలతో పాటు చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కుటుంబాలలో మాంసం వంటకాలు తప్పనిసరి. అయితే మార్కెట్‌లో పెరుగుతున్న నిత్యావసరవస్తువుల ధరలు, కూరగాయల ధరలతో పాటు నియంత్రణలేని మాంసం ధరల విక్రయాలు కూడా ప్రజల్లో నైరాశ్యాన్ని,నిస్తేజాన్నినింపుతున్నాయంటే అతిశయోక్తికాదేమో. కోడిమాంసం 3వందలకు ,చేపలు అదే దారిలో ఉండడం, కోడిగుడ్లుకూడా రిటైల్‌లో 6నుండి7 రూపాయలకు విక్రయిస్తుండడం గమనించాల్సిన అంశం. వెరసి దసరా పండుగ రోజులు తెలంగాణ ప్రజలకు నియంత్రణలేని వస్తువులు,కూరల 'ధరల'వాతతో పస్తులుండేలా మార్చిందనడంలో సందేహంలేదు.

### 'గాలికొదిలేసిన అధికారయంత్రాంగం'

అప్రతిహాతంగా హద్దులేకుండా పెరిగిపోతున్న మార్కెట్ నియంత్రణ పరిస్థితులుపై అధికారయంత్రాంగం మొద్దునిద్ర వహిస్తున్నదన్న విమర్శలు ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి. నిత్యావసర వస్తు ధరలు,ప్రత్యేకించి నూనెల ధరలను పెంచవద్దన్న ఆదేశాలకు తిలోదకాలిచ్చి బహిరంగంగా వర్తకవ్యాపారవర్గాలు దందాను కొనసాగిస్తుంటే ప్రభుత్వం,అధికారయంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం రాష్ట్రంలో పాలనాతీరుకు అద్దంపడుతోంది. ఇప్పటికైనా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్న శక్తులపై చర్యలు తీసుకుంటూ ధరలను నియంత్రించేందుకు కృషిచేయాలని సామాన్యులు కోరుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## భాగం ఫౌండేషన్ ఉదారత బాలునికి ఆర్థిక సాయం



బోనకల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

మండలంలోని భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు మరోసారి ఉదారతను చాటుకున్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పోదిలం రోహిత్‌కి గుండెలో రంధ్రంలో ఉండడంతో ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. కాగా చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ చిన్నారిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామస్తులు భాగం రాకేష్ సేవా గుణాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు పేదలకు నిత్యావసరాల పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగిస్తున్న ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లిక కాశయ్య, ప్రభాకర్, మద్రి హరిష్, గోపి, వెంకటకృష్ణ, కార్తిక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శమిచ్చిన అమ్మవారు



ఎర్రుపాలెం, అక్టోబరు 6, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పదిగంటలకు పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద 80మంది మహిళలు సామూహిక కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. ఉదయం 11గంటలకు నవగ్రహ హోమ పూజలు నిర్వహించారు. అనంతరం





భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, సిబ్బంది కె.విజయకుమారి పాల్గొన్నారు.

# 'దేశభక్త' సంఘం ఆధ్వర్యంలో మహాన్నదానం

### -భక్తిశ్రద్దలతో దేవిశరన్నవరాత్రులు

మధిర,అక్టోబరన6ప్రభాతవార్త

మధిర పట్టణంలోని లడక్‌బజార్‌లో దేశభక్త యువజనసంఘం ఆధ్వర్యంలో ప్రతిఏడాదిలాగే ఈఏడు కూడా దేవిశరన్నవరాత్రోత్స వాలు ఘనంగా నిర్వస్తున్నారు. ఆదివారం అమ్మవారికి అన్నపూర్ణాదేవిగా ప్రత్యేకఅలంకరణలతో చెరుపల్లిశ్రీనివాసరావు,బహాటం వెంకటేశ్వరరాజు దంపతులు పూజలను నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమపూజలను చేసారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహక సంఘం



ఆధ్వర్యంలో చేపట్టారు. ఈకార్యక్రమాన్ని మాజీ మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకనాగరాణి, స్థానిక కౌన్సిలర్ అరిగెరజనీ,కమిటీ సభ్యులు ప్రారంభించారు. అన్నవితరణ కు పెద్దఎత్తున్న పట్టణప్రజలు హాజరయ్యారు. దేవిశరన్నవ రాత్రుల సందర్భంగా ప్రతిరోజుల అమ్మవారికి అలంకరణలతో పూజలు చేయడంతో పాటు బతుకమ్మలతో మహిళలు ఆడిపాడడం జరుగుతుంది.

# చుక్కలు చూపిస్తున్న కూరగాయలు

**ఏది కొనాలన్నా కిలో రూ.100**

**నిత్యావసరాలది అదే దారి**

**పేద, మధ్య తరతగతి బెంబేల్**

**పినపాక, అక్టోబర్ 06, ప్రభాతవార్త**



రోజు రోజుకి కూరగాయలు, నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు కొనాలంటేనే బెంబెలేత్తుతున్నారు. వాటి ధరలు చూస్తుంటే పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వల్ల కూరగాయల తోటలు దెబ్బతిని దిగుబడులు తగ్గి డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక మార్కెట్‌లో ధరలు ఆకాశనంటుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతోంది. మరోవైపు నిత్యావసరాలైన వంటనూనె, ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి, ఇతర సరుకుల ధరలు సైతం అమాంతం పెరగడంతో ప్రజలకు పూట గడవడం కష్టంగా మారింది. వంటనూనెల ధరలు పెరగడంతో పండుగ సీజనల్లో పిండి వంటలు చేసుకునే పరిస్థితులు కనిపించడం లేదు. కూరగాయల్లో నిత్యం వాడే ట మాటా ధర 40 నుంచి క్రమంగా పెరుగుతూ రూ.100 చేరువలో ఉంది. ఒక లీటర్ పెట్రోల్ కన్నా టమాటా రేటే ఎక్కువ ఉండేలా ఉంది. ఉల్లి రేటు రూ.80కి చేరింది. కోయకుండానే ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది. ఎల్లిపాయలు రూ.400, అల్లం రూ.300 పలుకుతోంది. ఆకుకూర రేట్లు సైతం గతంలో కంటే రెట్టింపు అయ్యాయి. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయల ధరలు కిలో రూ.100కి చేరువ కావచ్చని మార్కెట్ వర్గాల అంచనా.

పండుగ సమీపిస్తున్న సందర్భంగానైనా ప్రభుత్వం ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

# శృతిమించిన గ్రామీణ వైద్యం

**-వైద్యం వికటించి మహిళ మృతి**

**-మూడురోజుల చికిత్సలు అందించిన గ్రామీన వైద్యుడు**

**చర్ల ప్రభాతవార్త:**



చర్ల మండల కేంద్రంలోని ఓ గ్రామీన వైద్యుడి దగ్గరకు జ్వరంతో ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి కణితి గంగోత్రి(20)(గంగా భవాణీ) జ్వరం రావడంతో వైద్య చికిత్సల కోసం చర్ల మండల కేంద్రంలోని ఓ గ్రామీన వైద్యుడి దగ్గరకు చికిత్స కోసం వచ్చింది. వైద్య పరీక్షలు నిర్వహించి ఆ గ్రామీణ వైద్యుడు డెంగీ పాజిటీవ్‌గా నిర్ధారించి గత మూడు రోజులుగా వైద్య చికిత్సలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం వైద్యం వికటించి ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త ది భూపాలపల్లి జిల్లా కాటరం మండలం మత్తారం గ్రామం కగా గత కొంతకాలంగా భార్య స్వగ్రామం అయిన ఎదిరలో వ్యవసాయం చేసుకుంటు జీవనాన్ని గడుపుతున్నారు. భార్య వైద్యం వికటించే మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించినట్లు తెలిసింది. కాగా మృతికి గల కారణాలు వైద్యశాఖ అధికారులు శాఖ పరమైన విచారణ చేస్తే విషయాలు వెలుగులోకి రానుంది.

# టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక



**టిఎన్జిఓస్ భవన్‌లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ**

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

టిఎన్జిఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్ట బతుకమ్మ వేడుక ఆదివారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మిజామ్ముల్‌ఖాన్ ఆదేశాల మేరకు టిఎన్జిఓస్ భవన్‌లో ఆదివారం సాయంత్రం జిల్లా కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో పాల్గొని బతుకమ్మ గీతాలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభ సూచకంగా గౌరమ్మకు కుంకుమ, పసుపు సమర్పించి బతుకమ్మ వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాలొని మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్య క్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిధి టిజిఈజెఏసి సెక్రటరీ జనరల్ మంజుల నరేందర్ పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలు ప్రతీక అయిన బతుకమ్మ వేడుక ను నూతనంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మను ఘనంగా జరుపుకునే అవ కాశం కలిపించినందుకు ఏలూరి ముఖ్య మంత్రి రేవంత్ ఒడ్డికి, ఉపముఖ్యమంత్రి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధికారుల సహకారంతో తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బతుకమ్మ పండుగను జరిపేందుకు జిల్లా కలెక్టర్, టిఎన్జిఓస్ యూనియన్‌కు అవకాశం కలిపించడం పట్ల తామంతా యావత్ ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బతుకమ్మ వేడుకకు హాజరైన ప్రతి ఉద్యోగికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొణిదెన శ్రీనివాస్, జడ్ జయ పాల్ విజ య కుమార్, ఎస్.లలిత కుమారి, కొమరగిరి దుర్గా ప్రసాద్, పొట్ట పెంజర రామయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, తాలూరి శ్రీకాంత్, సగురి ప్రకాష్, బుసా చంద్రశేఖర్, పెదినేని రాధాకృష్ణ, రవిచంద్ర కొప్పుల దిలీప్, సెర్ప్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణ్‌రావు, కందుల విజయ్, భవాని, వీణా, రవి, మన్మదరావు పాల్గొన్నారు.

**బతుకమ్మ వేడుక ప్రతి ఇంటి పండుగ - ఏలూరి**

బతుకమ్మ పండుగ ప్రతి ఇంటి పండుగ అని ఏలూరి పేర్కొన్నారు. టిఎన్జిఎస్ ఆధ్వర్యంలో భవన్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను వివరించారు. ప్రతి ఉద్యోగి భక్తితో, ఆనందంతో పాల్గొనే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.

# కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం రక్షక కవచం కిట్లు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :**



కల్లు గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కాటమయ్య రక్షక కవచం కిట్లు అందజేయడం జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. అనేక మంది కల్లు గీత కార్మికులు చెట్లు ఎక్కే సమయంలో అదుపుతప్పి ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్లోపతున్నారని, ఇటువంటి ప్రమాదాలను అరికట్టేందుకు గీత కార్మికుల కుటుంబాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రక్షక కవచం కిట్లు అందించడం హర్షణీయమన్నారు. 75 మంది గీత కార్మికులకు ఒకొక్కరికి రూ.12వేలు విలువ చేసే సేఫ్టీ కిట్లు అందజేశారు. కిట్లు అందనివారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, అట్టం లక్ష్మణ్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, గౌడ సంఘం జిల్లా, మండల నాయకులు చనగోని రమేష్, కొంపెల్లి మల్లేష్‌గౌడ్, అండెం గంగరాజుగౌడ్, నక్కల శ్రీనుగౌడ్, బుర్ర వెంకటేశ్వర్లుగౌడ్, మేకపోతుల వెంకటేశ్వర్లుగౌడ్, గుండగాని రమేష్‌గౌడ్, గౌడ కులస్తులు, మండల కాంగ్రెస్‌నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామానికి ఏమైంది...?

**-వరుస మరణాలతో బెంబేలెత్తుతున్న జనం**

**-ఆత్మహత్యలతో హడలెత్తుత్తున్న వైనం**

**-చావుడప్పులతో మారుమోగుతున్న వీధులు**

**-వారం తిరుగులేపే మరొకరు మృత్యువాత**

**-మృతుల్లో యువకులు, మూడు పదుల వయసు ఉన్న వారే అధికం**

**-వరస మరణాలు వెనక మర్మమేమిటి..?**

**-గ్రామ పెద్దలు దృష్టి సారించాలి**

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:**



భద్రాచలం పట్టణానికి కూతవేటు దూరంలో గల ముంపు మండలం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామంలో గత రెండు మూడు నెలలుగా మారణకాండ మారు మ్రోగుతుంది. వరుస మరణాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చావు డబ్బులతో వీధులన్నీ మారు మ్రోగుతున్నాయి. ఒక వీధిలో ఒకరు మరణించి వారం తిరగకముందే మరొకరు మృత్యువాత పడుతున్నారు. మరణించిన వారు మంచాన పడిన వృద్ధులు కాదు. ఇంటి దగ్గర నుంచి కుటుంబ సభ్యులకు టాటా చెప్పి పనులకు, వివిధ ఉద్యోగాలకు వెళ్లినవారు శవమై తిరిగి వస్తున్నారు. క్షణిక ఆవేశంలో యువకులు పురుగుల మందులు సేవించడం, ఉరి వేసుకుని మరణించడం, పనులకు వెళ్ళినవారు విద్యుత్ ఘాతం, గుండెపోటులు వచ్చి మరణిస్తున్నారు. మృతుల్లో అధిక శాతం యువకులు, మూడు, నాలుగు పదుల వయసు ఉన్నవారే అధికం. అర్ధరాత్రి వీధుల్లో కుక్కలు ఏడ్చాయంటే ఏ ఇంట్లో శవం లేస్తుందోనని ప్రజలు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటు కాలం వెలదీస్తున్నారు.

గ్రామానికి ఏమైనా కీడు జరిగిందా... గాలి పట్టిందా అనే అనుమానాలతో సతమతమవుతున్నారు. కొందరు గ్రామాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆలోచనలు సైతం చేస్తున్నారు...

**-గ్రామ పెద్దలు దృష్టి సారించాలి**

ఎటపాకలో మారణకాండ మారుమోగ్రుతున్న నేపథ్యంలో గ్రామ పెద్దలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ఇలాగే చూసి చూడనట్టు వెళితే మరణాల సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు కొరకు ఆలోచించాలి. అందరూ ఒకచోట సమావేశమై చర్చించాలి. ప్రత్యామ్నాయ చర్యలకు సిద్ధం కావాలి. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా విపత్తు మన వరకు వచ్చే లోపే ముందడుగు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎలక్ట్రోపొర్సెస్ పరీక్షల ద్వారానే తలసేమియా నిర్మూలన

**అభివృద్ది చెందిన దేశాల్లో ఈ పరీక్ష తప్పనిసరి**

**అందుకే అక్కడ తలసేమియాతో జననాలు ఉండవు**

**రక్తం ఎక్కించుకోవడం, మందుల వినియోగం క్రమం తప్పకుండా జరగాలి**

**హెమటాలజీస్ట్ డాక్టర్ దండమూడి అరుణ**





**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** వివాహంకు ముందుకు తలసేమియా నిర్ధారణ కోసం హెచ్‌బిఏ(2) ఎలక్ట్రోఫొర్సెస్) పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈ పరీక్షల ద్వారానే ఈ వ్యాదిని శాశ్వతంగా నిర్మూలించగలుతామని హెమటాలజీస్ట్ డాక్టర్ దండమూడి రమణ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని తలసేమియా, సికెల్‌సెల్‌పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ దండమూడి రమణ మాట్లాడుతూ అభివృద్దిలో వెనుకబడిన అభివృద్ది చెందుతున్న దేశాల్లో తలసేమియా ఎక్కువగా ఉందని అభివృద్ది చెందిన దేశాల్లో ఎలక్ట్రోపొర్సెస్ పరీక్షలను ఆ దేశ ప్రభుత్వాలు తప్పనిసరి చేశాయన దీంతో ఏ ఇద్దరు కారియర్‌లు వివాహం చేసుకోవడం లేదని, వ్యాదితో చిన్నారులు జన్మించడం లేదన్నారు. ఇక యూకే వంటి దేశాల్లో తలసేమియా, సికెల్‌సెల్‌తో చిన్నారులు జన్మించినా వారు 50 ఏళ్ల నుండి 60ఏళ్ల వరకు జీవిస్తున్నారని, వారు రక్తం ఎక్కించుకోవడం, మందులు వేసుకోవడంలో సమయపాలన పాటస్తారని, సమయానికి శరీరానికి కావాల్సిన వాటిని అందిస్తారన్నారు. మన రాష్ట్రంలో కూడా తలసేమయా చిన్నారుల్లో అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదుగుతున్నారన్నారు. సంస్థలు, వైద్యులు సూచించిన విధంగా రక్తం ఎక్కించుకొని మందులు వేసుకుంటే మెరుగైన జీవనం ఉంటుందన్నారు. జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వచ్చిన తర్వాత చిన్నారులు వెనుదిరిగి చూసుకునే పరస్థితి లేకుండా పోయిందని, తల్లిదండ్రులు సంస్థ చెప్పిన విధంగా చిన్నారులకు రక్తం,మందులు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కఉ తమ బాధ్యతగా రక్తదాతలను తీసుకొచ్చి రక్తదానం చేయించాలన్నారు. చిన్నారులకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించాలని గుండె, కంటి పరీక్షలను తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ వైద్య పరీక్షలు చేయించడం ద్వారా చిన్నారి ఎదుగుదల, అవయవాల స్థితి తెలుసుకోవచ్చున్నారు. ప్రభుత్వాలు దాతలు ముందుకొచ్చి సాయం అందిస్తేనే తలసేమియా చిన్నారులను ఆదుకోవడంతో పాటు వ్యాదిని నిర్మూలించవచ్చున్నారు. ఈ సదస్సులో వైద్యులు డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ జితేందర్, డాక్టర్ మురళికృష్ణ, డాక్టర్ సరిత, మమత హాస్పిటల్ డెంటల్ మెడికోస్ సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.అనిత, పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వరనగర్‌లో మహా అన్నదానం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** తోట బ్రదర్స్ శ్రీదుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరనగర్‌లో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తోట గోవిందమ్మ, రామారావు గార్లు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారని దర్శనం చేసుకొని అమ్మవారి దివేనలు, కృపా కటాక్షములు మాకు, మా కుటుంబ సభ్యులైన డివిజన్ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని అమ్మవారి నిండు మనసుతో వేడుకుని వేలాది మంది భక్తులు పాల్గొన్న మహా అన్నప్రసాద కార్యక్రమంలో అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, 46వ డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నకృష్ణ, కిషన్ నాయక్‌బాబా, ఉత్సవ కమిటీ సభ్యులు అనేక మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.





# దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఇంటిని వశపర్చుకునేందుకు చేసే ప్రయత్నాలను ఎండగట్టాలి**

**పోలీసుల దురుసుప్రవర్తన సరైంది కాదు**

**విలేకర్ల సమావేశంలో వడ్లమూడి ఈశ్వరమ్మ**




**ఖమ్మం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఖానాపురం గ్రామం కల్లూరు నగర్‌లో తమ ఇంటిని కొంత మంది వ్యక్తులు వశపర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వడ్లమూడి ఈశ్వరమ్మ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కల్లూరు నగర్‌లో 2015లో ఇంటి నిర్మాణాలు చేపట్టామని ఈ ఇంటికి కావాల్సిన అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. గౌరిశెట్టి గోవర్ధన్, చౌడవరపు భవాని, మద్రి మంగమ్మ, మద్రి వీరస్వామి, పెద్ది దనుంజయ మరి కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరింపులకు గురిచేస్తూ తమ ఇంటిని వశపర్చుకునేందుకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో ఆ స్థలం తమదంటూ బెదిరింపులకు పాల్పడుతూ వస్తున్నారని ఈ నెల 3వ తేదిన పోలీసులు అర్ధరాత్రి వచ్చి తమను, తమ కుటుంబ సభ్యులను పోలీసులు బలవంతంగా అర్ధరాత్రి వేళ పోలీస్ వాహనంలో ఖానాపురంహావేలి పోలీస్‌స్టేషన్‌కు చెందిన కొందరు పోలీసులు, మరికొందరు ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా తమ ఇంటిపైకి వచ్చి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెల్లవారు జాము వరకు పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడు వడ్లమూడి నాగేశ్వరరావు ఇంట్లో నిద్రిస్తుండగా నిద్రలేపి కొట్టి బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు ఒక ట్రాఫిక్ ఎస్సై తరలించడం సరైంది కాదని ఆరోపించారు. తమకు సర్వ హక్కులు అన్ని అనుమతులు 2015లోనే ఉన్నాయని 2022లో కొందరు వ్యక్తులు వచ్చి ఆ ఇల్లు తమదే అంటూ బెదిరింపులకు పాల్పడటం ఎంత వరకు న్యాయమని ఆవేదన వెల్లి బుచ్చారు. తమపై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఖమ్మం టూవీలర్ మెకానిక్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆర్థిక సహాయం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఖమ్మంలో గత నెల రోజుల క్రితం భారీ వర్షాల వల్ల మున్నేరు ప్రాంతంలో దాదాపుగా 18కుటుంబాలు, 12 మెకానిక్ షాపులు మొత్తం 30కుటుంబాల వాళ్లు భారీ వర్షాల నష్టపోయారు. దీంతో ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా నుండి మెకానిక్‌లు అందరూ కలిసి ఖమ్మం మెకానిక్ కుటుంబాలకు అండగా నిలిచారు. దీంతో తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీస్‌లో రూ.4,00,000/-ల చెక్కును మెకానిక్ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ,మిక్కిలినేని నరేంద్ర చేతుల మీదుగా మెకానిక్ కుటుంబాలకు వారి చేతుల మీదుగా చెక్‌లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఉండబట్టి మెకానిక్ కుటుంబాలకు ఇలాంటి సహాయ సహకారాలు ప్రతి యొక్క మెకానిక్‌కు అందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమలో జిల్ల అధ్యక్షులు వంగాల కొండల్‌రావు, కిలార్ బాబాజీ, కృష్ణరెడ్డి, రాము, నరసింహారావు, పాషా, కౌసర్, అప్పారావు, రమేష్, మురళి, బ్రహ్మం, తదితర మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**మండల జనరల్ బాడీ సమావేశంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య**

**రఘునాథపాలెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



రఘునాథపాలెం గ్రామంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రఘునాథపాలెం మండల జనరల్ బాడీ మండల అధ్యక్షుడు బానోతు మంగీలాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ సమ్మెకాలంలో ఇప్పటి ప్రభుత్వం మంత్రులు ఆరోజు పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పంచాయతీ సిబ్బందికి ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా పండుగ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న జీతాలు మొత్తం చెల్లించాలని కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు రాందాస్ మండల అధ్యక్ష కార్యదర్శులు మంగీలాల్, రాజగోపాల్ మండల నాయకులు లింగయ్య, రాము, సీతారాములు, మధు, ఉపేందర్, కళావతి, విజయలక్ష్మి, బద్రు, ధర్మేంద్ర ప్రసాద్, వెంకటేష్,రమేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




## సమ్మె విరమించిన మిషన్ భగీరథ కార్మికులు

అశ్వాపురం,అక్టోబర్06,ప్రభాతవార్త.



మండల పరిధిలోని రథంగుట్ట వద్ద నిర్మించిన మిషన్ భగీరథ నీటిశుద్ధి కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో గతనెల రోజులుగా వివిధ రూపాలలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో శనివారం నుండి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.పండుగల ముందు పల్లెల్లో మిషన్ భగీరథ నీళ్ళురాక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటంతో స్పందిదిన అధికారులు నాలుగు నెలలుగా పెండింగ్‌లో వున్నన వేతనాలను గురువారం లోగా మూడు నెల వేతనాలు చెల్లిస్తామని ఆదివారం ఎస్ఇ తరపున డిఇ మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చి నిరవధిక సమ్మెను విరమింపజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఇచ్చిన హామీని అధికారులు అమలు చేయకపోతే మెరుపు సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ చర్చల్లో మిషన్ భగీరథ డిఇ మహేందర్‌రెడ్డి ఎఇ నితిన్ సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి,ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాయం నాగరాజు బొల్లు సతీష్ పాయం అనిల్ ఇర్పా లక్ష్మణ్ కార్మికులు పాల్గొన్నారు.

## ఓర్వలేకనే ఎమ్మెల్యే పాయంపై తప్పుడు ఆరోపణలు

**- బీఆర్ఎస్ నాయకుల సిగ్గుమాలిన పనులు**

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :



నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై తపన పడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందేవిధంగా కృషిచేస్తున్న పాయం వెంకటేశ్వర్లుపై బీఆర్ఎస్‌పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆయన బజన బృందం తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని పినపాక నియోజకవర్గంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి నెలకు ఒక అధికారిని ట్రాన్స్ ఫర్ చేసుకుంటూ భయభ్రాంతులకు గురిచేసి అరాచకాలు చేశారన్నారు. క్రమకేసులు పెట్టి వేధించడం వారికి అలవాటని, కబ్జాలు, నోటీసులు, సెటిల్మెంట్లు కురదకపోతే అక్రమ కేసులతో దోచుకున్నది బీఆర్ఎస్‌పార్టీ నాయకులేనని బీఆర్ఎస్‌పార్టీ దౌర్జన్యానికి ఎందరో నిరాశ్రయులయ్యారన్నారు. వారి అరాచకాలను ఆధారాలతో సహా నిరూపించేందుకు చర్చకు కూడా సిద్ధమేనన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయంపై తప్పుడు ఆరోపణలు చేసేతన సహించేది లేదని హెచ్చరించారు.

## లలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గుట్టమల్లారంలోని శ్రీశ్రీశ్రీపంచముఖ వేదగాయత్రీదేవీ ఆలయంలో ఆదివారం అమ్మవారు లలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## మిషన్‌భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించాలి

**- సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :



మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించి, వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం లంకమల్లారం గ్రామపంచాయతీలో సీపీఎం శాఖ మహాసభ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొంతు రాజు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మిషన్ భగీరథ కార్మికులు గత నాలుగు నెలలుగా జీతాలు లేక సమ్మె చేస్తున్నారని, దీంతో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్‌భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించి వెంటనే మంచినీటి సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి.లెనిన్‌బాబు, సత్రపల్లి సాంబశివరావు, ములకల ఉత్తమ్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగేశ్వరరావు, ములకల ఉత్తమ్, బొల్లం రాజు, ఉప్పలయ్య, గుర్రం నర్సయ్య, రమాదేవి, జయమ్మ, లత, బుజ్జమ్మ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీక కలయిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :



2004-2005 అరుణోదయ(శ్రీవిద్య) పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక ఆదివారం మణుగూరు పట్టణంలో నిర్వహించుకున్నారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులతో వారి తీపి జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు పసునూరి శ్రీనివాస్, హెచ్ఎం రమణ, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఆదివాసీ ఐక్యవేదిక

కరకగూడెం,ప్రభాతవార్త

కరకగూడెం మండలం నూతన విద్యాశాఖ అధికారి గద్దం మంజూలను ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి మాట్లాడుతూ.. నూతన మండలం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా ఆదివాసీ ఆడబిడ్డ ఎంఈఓగా అవకాశం రావడం ఆదివాసీ సమాజం గర్వించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలో మారుమూల ఏజెన్సీమండలమైన కరకగూడెంలో గిరిజన విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లోను ముందుండేల కృషిచేయాలని తెలిపారు



## బండ్లలక్ష్మికి ఎమ్మెల్యే కోరం, గోనెల నివాళి

పినపాక, అక్టోబర్ 06, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన బండ్ల లక్ష్మి (60) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె టేకులపల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల శ్రీనివాస్ మాతృమూర్తి. విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీటిసి గోనెల విజయలక్ష్మి ఆదివారం ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చేరుకుని బండ్ల శ్రీనివాస్, రజినిలను పరామర్శించారు. లక్ష్మి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళ్లర్పించారు.

## నేడు ఛలో కలెక్టరేట్‌కు డీజే యజమానుల పిలుపు

జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :



డీజేలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈనెల 7న ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి డీజే యజమానులు పెద్దఎత్తున తరలిరావాలని డీజె అసోసియేషన్ జనగామ జిల్లా సభ్యులు కోరారు. జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీగార్డెన్‌లో డీజే సౌండ్ సిస్టమ్ గల యజమానులు వారి సమస్యల పరిష్కారం కోసం ఆదివారం సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎన్. అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా వ్యాప్తంగా పన్నెండు మండలాలకు సంబంధించిన డీజే యజమానులు రెండువందల మంది వరకు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధికోసం లక్షలు అప్పులుచేసి డీజేలు కొనుగోలు చేశామని, కానీ గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం, పోలీసు వారు డీజేలు పెట్టకుండా ఆంక్షలు విధిస్తూ తమ పొట్టగడవకుండా చేస్తున్నారని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి డీజేలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకోసం నేడు (సోమవారం) జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న డీజే యజమానులు పెద్దఎత్తున కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు గాను హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, డీజే యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు రికవరీ చేసినందుకు సన్మానం

బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :



ఏపీజీవీబీ బ్యాంక్ పరిధిలోని గ్రామాలలో బకాయిలు లేకుండా వందశాతం రికవరీ చేసినందుకు గాను ఏవోఏలను సన్మానించారు. కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ బచ్చన్నపేట బ్రాంచ్ నందు సీబీఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఆలింపురం గ్రామానికి చెందిన శ్రీ తులసి వీవో కవిత వీఓఏ అన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన వెంబరి నాగభూషణంను కూడా బకాయిలు లేకుండా వందశాతం రికవరీ చేసినందుకు గాను బ్రాంచ్ ఆధ్వర్యంలో సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ నర్మెట ఏపీఎం రవి, సీసీకుమార్ బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, నరసింహులు, విజయలక్ష్మి, తిరుమల, బ్రాంచ్ పరిధిలోని వీవోఏలు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు అమలు చేయాలి

## అమలు చేయకపోతే ఓసీ పనులు అడ్డుకుంటాం

*టేకులపల్లి,ప్రభాతవార్త, అక్టోబర్ 06:*

కోయగూడెం ఓసీ 2 నిర్వసితులకు హైకోర్టు తీర్పు ప్రకారం భూమి నష్టపరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని,తీర్పు అమలు చేయకపోతే కేఓసీలో పనులను అడ్డుకుంటామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీ వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును హర్షిస్తూ ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వాసితుల భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఏ ప్రాజెక్ట్ వల్లనైనా సాగు భూములు కోల్పోయిన గిరిజనులకు భూమికి బదులు భూమి నష్టపరిహారం, ఉపాధి కల్పించాలని ఒక్కపైసా నష్టపరిహారం పునరావాసం చెల్లించలేదన్నారు. దీంతో వ్యవసాయ కార్మిక సంఘం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని హైకోర్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని తీర్పు ఇవ్వడాన్ని హర్షించారు. బేతంపూడి పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ మాట్లాడుతూ... నిర్వాసితులకు న్యాయం చేయాలని, హైకోర్టు తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు,



రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరకు కనకయ్య, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ హైకోర్టు తీర్పును అముల చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులకు కాలరాస్తూ మైనింగ్ జరుగుతుందని గత పదహేరు సంవత్సరాలుగా నిర్వాసితులు చేసిన పోరాటంలో న్యాయం ఉన్నందువల్లనే హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... 2007లో కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2,3 భూ సేకరణ జరిగిందన్నారు. 238 హెక్టార్ల సాగుభూమి కోల్పోయారని, లచ్చగూడెం, కోయగూడెం, దంతెలతండా, కొత్తతండా, జేత్యతండా గ్రామాలకు చెందిన 101మంది గిరిజనులు 4గురు గిరిజనేతరులు 105 మంది ఉన్నారని, భూమికి నష్టపరిహార, పునరావాసం, ఇవ్వకుండా పంటలను ద్వంసం చేశారని అన్నారు. తెలంగాణ



వ్యవసాయ కార్మిక సంఘం భూ నిర్వాసితుల సంఘాల ఆధ్వర్యంలో సింగరేణిపూ తిరుగుబాటు చేశారని, ఎకరానికి 5వేలరూపాయల చొప్పున పంట నష్టపరిహారం హైకోర్టు తీర్పు ప్రకారం 2012లో పునరావసం కల్పించడం జరిగిందన్నారు. భూమి నష్ట పరిహారం కోసం మళ్ళీ 2016లో హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. 8సంవత్సరాల తర్వాత హైకోర్టు తీర్పు నిర్వాసితుల పక్షాన రావడం సంతోషకరమని,దినిని తప్పకుండా అమలు చేయాలని లేకుంటే కోయగూడెం ఓసీలో పనులను అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు, కడుదుల వీరన్న, పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, దోడ్డ సంపత్, భూక్య కుమార్, భూక్య రవి,వస్రం, నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రకృతి పండుగ వేడుకలు

## సుఖశాంతులతో జీవించాలి.. బతుకమ్మ సంబరాల్లో కోరం

*ఇల్లందు,ప్రభాతవార్త, అక్టోబర్ 06:*



ఇల్లందు నియోజకవర్గంలోని ఆడబిడ్డల, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.పట్టణంలోని జేకే కాలనీ వద్దనున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం వద్ద ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...,.తెలంగాణ





సంస్కృతీ సంప్రదాయలను నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగని అన్నారు.విజయదశమి సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలందరూ విజయం సాధించాలని, సంతోషంగా ఉండాలని అన్నారు. అంతకుముందు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి బతుకమ్మ ఆటపాటలతో ఉర్రూతలూగించారు. మహిళలు నృత్యలతో పలువురుని ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రధాయాలు ఉట్టిపడేలా కార్యక్రమం ఆధ్యాంతం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిట్టిబాబు, గందే సదానందం, ధనుంజయ్, జాఫర్, పంగళి నరేష్, ఆరేం కిరణ్, తాటి బిక్షం, పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డులో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలోని ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య సెల్ మండల శాఖ అధ్యక్షుడు రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*టేకులపల్లి, ప్రభాతవార్త , అక్టోబర్ 06:*





టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు అడ్డ ఆటో యూనియన్ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు అడ్డ ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా షఫీ, ఉపాధ్యక్షుడిగా సురేష్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆటో యూనియన్ కమిటి సభ్యులు చందు, బాలజీ, మహేష్, కన్నయ్య, గురుమూర్తి, సతీష్, రవి, నాగేంద్రబాబు, సంతోష్, పవన్కుమార్, పీ సతీష్రాజు, పండు ,శ్రీను, రామకృష్ణ, బండ రమేష్, సుధీర్, వసంతరావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు యూనియన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

### గీత కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ

*భూపాలపల్లిరూరల్, అక్టోబర్06, ప్రభాతవార్త*

భూపాలపల్లిరూరల్ మండలంలోని ఎస్ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికులకు సేఫ్టీ మోకులను తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు శ్రీపతి ప్రభాకర్ ఆద్వర్యంలో అందజేశారు. ఎస్ఎం కొత్తపల్లి తాటివనంలో జరిగిన కార్యక్రమంలో సేఫ్టీ మోకులను ఎలా వాడాలో అనే అంశంపై ప్రభుత్వ అధికారుల ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రబ్బాని, కొత్తపల్లి సొసైటి అద్యక్షులు ఆరెల్లి రఘుపతిగౌడ్, ఉపాద్యక్షులు నరేష్గౌడ్, జిల్లా గౌడ సంఘం గౌరవ అద్యక్షులు ఏరుకొండ సంపత్గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అద్యక్షులు బత్తిని శివశంకర్గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కొండపాక సాంబయ్యగౌడ్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం రాంచందర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### లాభాల వాటాను సవరించాలి

*భూపాలపల్లి, అక్టోబర్06, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లో వాస్తవ లాభాలను కార్మికులకు ప్రకటించకపోవటం కార్మిక ద్రోహం అని ఏఐసీసీటియు జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో 4701 కోట్ల లాభాలను ఆర్జించగా అందులో 33 శాతం 1551 కోట్లు కార్మికులకు వాటా కింద చెల్లించాల్సి ఉండగా అందుకు బిన్నంగా 778 కోట్లు చెల్లించటం సరికాదన్నారు. ఈ విషయంలో గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలు సైతం ప్రతిఘటించకపోవటం పట్ల తీవ్రంగా ఖండించారు. సింగరేణి విస్తరణ కోసం సంస్థ మాయ మాటలు చెప్పి కార్మికుల సొమ్ము 2281 కోట్లను తీసివేస్తుంటే ఆయా సంఘాలు నోరువిప్పటం లేదన్నారు. కార్మికులకు ఇచ్చే 33 శాతం పోగా మిగిలిన 67 శాతం నుండి విస్తరణ కోసం ఖర్చు చేయాల్సి ఉండగా అందుకు విరుద్దంగా చేయటం కార్మికులను ద్రోహం చేయటమే అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం 4701 కోట్ల నుండి 33 శాతం కార్మికులకు లాభాల వాటాను చెల్లించాలని చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ల అందజేత

*భూపాలపల్లి, అక్టోబర్06, ప్రభాతవార్త*

భూపాలపల్లి మంజూర్నగర్లోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు రూ. 10,97,500 చెక్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ లలిత దేవి అలంకరణలో అమ్మవారు




అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల పంచాయతన క్షేత్రంలో 49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. కాగా నవరాత్రులలో భాగంగా అమ్మవారు భక్తులకు ఆదివారం శ్రీలలిత దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, పారాయణాలు జరిపారు. అదే విధంగా సూర్యనమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మివ్వడం జరిగింది. వీటితో పాటు రామాలయం, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడిసాయి ఆలయం, వడ్డెరబజార్, తూర్పుబజార్‌లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రత్యేక పూజా క్రతువులను నిర్వహించారు. అనే మంది భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగా ఆయా మండపాల వద్ద సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆట పాటలతో సందడి చేశారు.

# మాజీ సర్పంచ్ నవీన్‌రావుకు సేవారత్న ఇంటర్నేషనల్ అవార్డు

**-హర్షం వ్యక్తం చేసిన రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజలు**



కాటారం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త): కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దేవరాంపల్లికిచెందిన మాజీ సర్పంచ్ నవీన్‌రావుకు(ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో)(బిఎస్‌పి) బహుజన సాహిత్య అకాడమీ నేషనలన మరియు స్టేట్ ప్రెసిడెంట్ నల్ల రాధకృష్ణ, సినీ డైరెక్టర్ ప్రేమరాజ్‌చే బైరగిపట్టెడ తిరుపతి టౌన్ ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా సన్మానం చేసినట్లు ప్రకటించారు. 8వ ఇంటర్నేషనల్ సేవ రత్న అవార్డు కార్య కార్యక్రమంలో పాల్గొని నవీన్ రావు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బహుజన సాహిత్యం, బహుజన ఐక్యత అన్ని రంగాల్లో పెద్దపీఠం వేస్తానని అన్నారు. అన్ని వేళలో కృషి చేస్తానని చెప్పారు. నాపైన నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమంలో నన్ను సన్మాన కార్యక్రమం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాద కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు రేగులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గం యువజన నాయకులు తెప్పల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వం..పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త): మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000బ్యాచ్ విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసుకొని 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరిగింది. గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ విద్యార్థులు పాఠశాలలో సందడి చేశారు. తమ జ్ఞాపకార్థంగా, ఉన్నత పాఠశాలకు, ఒక కంప్యూటర్, పోడియం, రెండు టేబుల్స్, ఎలక్ట్రికల్ బెల్, హెడ్ మాస్టర్స్ ఛైర్, వైర్‌లెస్ మౌత్‌ను బహుకరించారు. పాఠశాలలో విద్యార్థులు సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌ని రిపేర్ చేయించారు. చనిపోయిన మిత్రుల కుటుంబాలకు 28వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో శిలపాక రాజు, జెట్టి కుమార్, గుర్రం తిరుపతి, క్యాతం సతీష్, ఆకుల నరేష్, పిట్టల రాజు, బుర్ర సురేష్, భాస్కర్, గుండ సురేష్, ఉప్పుల కిరణ్, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6, (ప్రభాతవార్త): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సాయి రతనన యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం ఫైనల్ ఆటలు ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు మాదిరాజు సాయి రతన్ యువసేన వ్యవస్థాపకుల తండ్రిగారైన మాదిరాజు రవికుమార్ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులను అందించారు. మొదటి బహుమతి 20వేల రూపాయల నగదు మరియు షీల్డ్ కప్, రెండవ బహుమతి 10,000 మరియు షీల్డ్ కప్‌ను మూడవ బహుమతికి 5000రూపాయల నగదును అందించారు. ఆటలో ఉత్తమ క్రీడాకారులకు షీల్డులను అందించారు. వారు మాట్లాడుతూ..గెలిచిన టీమ్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాల్లో ఉన్న ప్రజలకు అన్ని విధాలుగా సేవ చేయడానికి ముందు ఉంటామని ఈసందర్భంగా మాటిచ్చారు. ఈటోర్నమెంట్ జరగడానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రొంటల లింగారెడ్డి, కుతాడి సతీష్, నాగవెల్లి విక్రమ్, బుర్ర మహేష్, బుర్ర కార్తీక్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,3,(ప్రభాతవార్త ; మండల కేంద్రంలోని మాజీ వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు సెంటర్లో దేవి నవరాత్రి ఉత్సవాలను శవశక్తి యూత్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దారా మల్లిఖార్జునరావు దంపతులు కుమారుడు కొడలుతో కలిసి ఆదివారం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారని, దేవి నవత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకంటే జీవితం తరిస్తుందని భక్తుల విశ్వసమని పండితులు సూరిబాబు అన్నారు.గురువారం 3 తేది నుంచి ప్రారంభించిన ఉత్సవాలు శనివారం 12 తేది వరకు నిర్వహించనున్నారు.ఈ నవరాత్రుల్లో అమ్మవారు తోమ్మిది రోజులపాటు వివిధ అవతారాల్లో దర్శనమిస్తు ఉంటారు.ఆదివారం అమ్మవారు శ్రీ అలితా త్రిపురసుందరిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు శివశక్తి యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.దసర వరకు ఉదయం,సాయంత్రం నిర్వహిచే పూజ కార్యక్రమలో భక్తులు పాల్గోనవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు.పూజ అనంతరం కళకారులతో సంస్కృతిక, భక్తిరస కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతందని భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గోనవలిసిందిగా కమిటి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## 9న దివ్యాంగుల సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 06 (ప్రభాతవార్త): ఈనెల 9న అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగుల సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(అలింకో) వారి ఆర్థిక సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో దివ్యాంగులకు ఉపయోగ పడే 350 రకముల సహాయ ఉపకరణములు అందజేయనున్నారు. వీటిలో బ్యాటరీ ట్రైసైకిల్స్,మూడు చక్రాల బండ్లు, వీల్‌చైర్స్, చంక కర్రలు, వినికిడి యంత్రాలు, అంధుల చేతి కర్రలు, కృత్రిమ అవయవములు అందజేయనున్నారు. అశ్వారావుపేటలో జరుగు శిబిరానికి అశ్వారావుపేట మండలంతో పాటు ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట మండలాల దివ్యాంగులు హాజరు కావాలని వచ్చేటప్పుడు యుడిఐడి కార్డు, సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు ఫోటోలు తీసుకురావాలని వివరాలకు 8331006010, 6301981960, 8096697365 నెంబర్‌లకు సంప్రదించాలని ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

## తొండ గ్రామంలో అండర్ పాస్ కోసం కృషి

తిరుమలగిరి 06 (ప్రభాతవార్త): మండలంలోని తొండ గ్రామంలో వలిగొండ-తొర్రూర్ హైవేపై అండర్ పాస్ ఏర్పాటుకు హైదరాబాద్ సెంట్రల్ బిజెపి అధ్యక్షుడు నెమురుగొమ్ముల గౌతమ్‌రావు కృషి చేస్తున్నారని తొండ గ్రామ ప్రజలు తెలిపారు. ఆదివారం తొండ గ్రామంలో అండర్ పాస్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని గౌతమ్‌రావుతో కలిసి పరిశీలించారు. అండర్ పాస్ ఏర్పాటుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఈ నెల 9వ తేదిన కలవడానికి గౌతమ్‌రావు అవకాశం కల్పించి కృషి చేస్తున్నందుకు తొండ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే డా.మురళినాయక్ జన్మధిన వేడుక

నెల్లికుదురు, అక్టోబర్ 5,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని భస్టాండ్ ఆవరణలో స్ధానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ జన్మధిన వేడుకను కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించి, గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించిన అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దాదాపు 15వందల మందికి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యపాల్‌రెడ్డి,బ్లాక్‌కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,కాంగ్రేస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,కాసం రంజిత్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌తోపాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి మాజీ సర్పంచ్ స్పందన

### వరదతాకిడికి గురైన రోడ్డుకు మరమత్తులు

దంతాలపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని దాట్లగ్రామం అర్‌అండ్‌బి రోడ్డు ఇటీవల కురిసిన ఆకాల వర్షాల వరుదతాకిడికి గురికావడంతో వార్తపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ శనివారం స్వంత ఖర్చులతో జేసిబి సహాయంతో రోడ్డుపై ఉన్నటువంటి గుంతలను పూడ్చివేయడంతోపాటు రోడ్డుకు ఇరుపక్కల ఉన్న కంపచెట్లను తొలగించడంతో వాహానదారులకు ఇబ్బంది తొలగినట్లైయింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో కెనాల్‌కాలువ ఉదృతంగా రావడంతో కట్ట తెగి రోడ్డు పక్కన ఉన్న రైతుల పంటపొలాలకు ఇబ్బంది తలెత్తిందన్నారు.అర్‌అండ్‌బి అధికారులకు గత ప్రభుత్వం ఆయాంలో ఎంతమొత్తుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్దానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డా.రామచంద్రునాయక్ ప్రత్యేక చొరువ,అర్‌అండ్‌బి అధికారులు శ్రద్ద వహించి తక్షనమే కాలువకట్టుపై సిసిని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేని లక్ష్మన్,నర్కటి మనోజ్,సయ్యద్,జాంగిర్,మాజీ ఎంపిటీసి బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న ఎమ్మార్పిఎస్ నిరసన

నెల్లికుదురు,అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఉద్యోగ నియమాకాలతోపాటు ఎస్సీ వర్గీరకణ చేపట్టకపోవడంపై జిల్లా కేంద్రంలో ఈనెల 9న ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో బారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెట్ల అనిల్‌కుమార్ తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ సమావేశంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హజరై మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా,డిఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగలను మోసం చేయడమే అన్నారు.మందకృష్ణ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు,కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తూల్ల వివేక్,మందపాటి విజయ్, యాలాద్రీ, సరేష్, యశ్వంత్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాకంబరీ దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు





కారేపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం దుర్గాదేవి అమ్మవారు భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయం భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండలపంలో పలు రకాల కూరగాయలతో అమ్మవారిని భక్త మండలి సభ్యులు అందంగా అలంకరించారు. పూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో చౌడవరపు రమేష్ కవిత, ఆమంచి బిక్షపతి సునంద దంపతులు పితల మీద కూర్చొని శాఖంబరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మతల్లి సత్సంగం ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంకాలం పూజల అనంతరం నిర్వహిస్తున్న భజనతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. కారేపల్లి గ్రామానికి చెందిన చిన్నారి తనిష్క రాథోడ్ దుర్గాదేవి మండపంలో వేసిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది.

## తప్పులతడకతో డీఎస్సీ సవరించి మరోలిస్టును ప్రకటించాలి



కారేపల్లి, అక్టోబర్ 6,, ప్రభాతవార్త :

డ్యూయల్ పోస్టులో ఎంపిక కాబడి అభ్యర్థుల పేర్లను జీవో నెంబర్ 161 రూల్ 15 ప్రకారం తొలగించకపోవడం వలన మాకు తీరని అన్యాయం జరిగిందని వాటిని తొలగించకపోవడం వల్ల లిస్టులో పేరు రాలేదని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్ అన్నారు కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ వాస్తవానికి 30 శాతం డీఎడ్ నిబంధన వలన నష్టపోయిన బిఎడ్ అభ్యర్థుల పేర్లను చివరి కట్ ఆఫ్ మార్క్స్ ను నుండి లెక్కించి ఉండి ఉంటే మా పేర్లు లిస్టు లో ఉండేవన్నారు వాస్తవానికి 70:30 నిష్పత్తిలో డ్యూయల్ పోస్టు ల్లో ఎంపిక కాబడిన వారిని తొలగించి ఉంటే మీ పేర్లు అప్పటికే లిస్టులో ఉండేవని చేప్పారు ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా గిరిజన అభ్యర్థుల లిస్టు తయారీలో తప్పిదం జరిగిందని, జరిగిన తప్పిదాన్ని గుర్తించేలా అధికారుల ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా సైట్ లో ఉంచిన 215 మంది అభ్యర్థులతో ప్రకటించిన లిస్టు తప్పులతడకతో ఉందని చెప్పుకొచ్చారు. ఆ లిస్టులో 70 శాతం టీచర్ ఉద్యోగం చేస్తున్న వారి పేర్లే ఉన్నాయని తెలిపారు వాస్తవానికి టీచర్ ఉద్యోగం రాని పేర్లు ప్రకటించాల్సింది పోయి నాయమాత్రంగా లిస్టు ప్రకటించి చేతులు దులి పేసుకున్నట్లు ఉందని వాపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఈఓ నిజంగా నష్టపోయిన లీస్టును శాస్త్రీయబద్ధంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం భస్కర్ చీయల శీను సీతారాములు తాటి రామారావు ముక్తి శ్రీను కుంజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నియమకాల్లో మాటతప్పిన ప్రభుత్వం

దంతాలపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ నియమకాల్లో మాట తప్పిందని ఎమ్మార్పిఎస్,ఎంఎస్‌వి జిల్లా అద్యక్షులు పూలేపాక అన్నారు.ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో నల్లబ్యాడ్జీలతో ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైన ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా సాదించుకున్న వర్టీకరణను అమలు చేయకుండా జాప్యం చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పంతం విజేందర్, మిదుతపల్లి వెంకన్న వెంకటమల్లు,సురుగు వెంకన్న,ఎస్ ఆనందరావు,రమేష్,వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

వైరా, అక్టోబర్06,ప్రభాతవార్త:



శ్రీకోదండ రామాలయం శ్రీదేవి శరన్నవరాత్రి ఉతనసవ కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో నాల్గో రోజు ఆదివారం శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు బ్రహ్మశ్రీ రంగుపట్ల ప్రసాద్‌శర్మ, బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామశర్మ ఆధ్వరనయంలో శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అమ్మవారి అలంకరణలో భాగంగా అమ్మవారికి గోత్రనామార్చన, విఘ్నేశ్వర పూజ, గోమాత పూజ, పుణ్యాహావచనం, మండపారాధన, కుంకుమార్చన జమహోమాలు నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. నవరాఉత్రల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం బతుకమ్మ ఆటలో పాటలు నిర్వహించి తీసుకొచ్చిన మహిళలకు బహుమతులు అందజేస్తున్నారు. రామాలయంలో నాల్గో రోజు పూజా కార్యక్రమంలో రాయపూడి నారాయణ దంపతులు, మిట్టపల్లి శ్రీమన్నారాయణ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, లగడపాటి కృష్ణమోహన్, మిట్టపల్లి రమణ, మాదినేని కిషోర్, గజ్జల కృష్ణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

## కారేపల్లి క్రాస్ రోడ్డులో ఘనంగా దేవి శరన్న రాత్రి ఉత్సవాలు

కారేపల్లి,అక్టోబర్ 6,, ప్రభాతవార్త :



సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాత దేవి శాఖంబరి మాతగా దర్శనం ఇచ్చారు. స్థానిక పూజారి నాగసాయి శర్మ ఆధ్వరనయంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఏపూరి లక్ష్మీనారాణ, భారతి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాధాలు స్వీకరించారు.

## నువ్వెంతంటే నువ్వెంత నాయకుల ఢీ

### ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలో భగ్గుమన్న వర్గపోరు

ఇనుగుర్తి, అక్టోబర్ 5,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ జన్మధిన వేడుకలను నిర్వహించగా,స్వయంగా తానే హాజరై జన్మధిన కేక్‌ను కట్‌చేసి స్వీట్లను పంచారు.కాని మండల కేంద్రంలో జన్మధిన వేడుక జరుగుతుండగానే మండలంలోని ఓ గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక విషయమై నువ్వెంతంటే నువ్వెంతని ఢీ..అంటే ఢీ అనేరీతిలో పరిస్దితి నెలకొనడంతో ఎప్పుడినుండో ఉన్న వర్గపోరూ ఒక్కసారిగా బైయటపడినట్లైయింది. పరిస్దితిని గమనించిన పోలీసులు ఇరువర్గాలను ఎస్సై మురళిధర్‌రాజు చొరువతో శాంతింపచేశారు. ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ...జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మండలానికి కార్యాలయాల ఏర్పాటుకు వినతిపత్రం అందచేశామని,వారు సానుకూలంగానే స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# చెవి,మూగ పిల్లల వైద్య శిబిరం విజయవంతం

## లయన్స్ క్లబ్ సేవలో అద్భుతం

## ఎమ్మెల్యే రాగమయి

*సత్తుపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త*

మూగ చెవిటి సమస్యలతో బాధపడుతున్న చిన్నపిల్లలకు ఉచిత ఆపరేషన్ (రూ.10లక్షలు విలువైన)వారి సమస్యలను పరిష్కరించేందుకు లయన్స్‌క్లబ్ వారి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సహకారంతో సత్తుపల్లి కెపి గౌతమి స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత చెవి, మూగ వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం లయన్స్‌క్లబ్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ చెవిటి, మూగ సమస్యతో బాధపడుతున్న చిన్నారి పిల్లలకు



రూ.10లక్షలరూపాయల విలువైన ఉచిత ఆపరేషన్ చేపించి పిల్లలకు జీవితాంతం వారు



ఈ సమస్య నుంచి బయటపడే ఆరోగ్యంగా ఉండేందుకు మానవతాదృక్పదంతో ముందకు వచ్చిన లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి వారి సేవలో అద్భుతంగా ఉన్నారని క్లబ్ బాద్యులను ఎమ్మెల్యే అభినందించారు. సమాజ అభివృద్ది కోసం తమ వంతు సహాయ సహాకారాలు అందించేందుకు ముందుకు వచ్చి ప్రజలకు సహాయ సహాకారాలు అందిస్తున్న లయన్స్‌క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ దారా కృష్ణారావు, సాంబశివరావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పెనుగొండ రమేష్, బి.రవి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, చైర్మన్ అప్పారావులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి అభినందించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిభిరానికి సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి నుంచి హాజరైన డా.జనార్ధన్‌రావు, డా.శివ ప్రసాద్, డా.ఆశా,డా.శివరాం,డా.అనిల్, విక్రమ్, మార్కెటింగ్ ఆర్గనైజర్ విక్రమ్‌లు వైద్య శిభిరానికి హాజరైనటు వంటి 105 మందిని వైద్య పరీక్షలు చేయగా ఇందులో ఆపరేషన్లకు 42 మందిని ఎంపికైనట్లు వైద్యులు తెలిపారు. ఏడిఐపి క్రింద ఒక్కొక్కరికి రూ.10లక్షలు విలువైన పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ బాద్యులు తెలిపారు. ఈ వైద్మ శిభిరానికి విచ్చేసినటు వంటి వైద్యులు, పరీక్షలు చేయించుకోవడానికి మూగ, చెవిటి పిల్లలు మరియు తల్లిదండ్రులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి అధ్యక్షులు దారా కృష్ణారావు, పెనుగొండ రమేష్, జె.రవి, సెక్రటరీ ఉమా మహేశ్వర్‌రెడ్డ, క్యాంపు చైర్మన్‌లు చలగండ్ల అప్పారావ బోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎంపిక

*తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త*



సోషల్ మీడియా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎస్ న్యూస్ యూట్యూబ్ నిర్వాహకుడు ఇస్నేపల్లి శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు యూట్యూబ్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్‌పురం సంతోష్‌కుమార్ వెల్లడించారు. హైద్రాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు ప్రకటించారు. నిజాలను నిర్భయంగా వెలికితీసే తనను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## డిఎస్సీలో ఉద్యోగం సాధించిన రామారావుకు సన్మానం



*తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పూర్ణకంటి రామారావును ఆదివారం ఘనంగా సన్మానించారు. డిఎస్సీ ఫలితాలలో ఎస్సీ కేటగిరికి సంబంధించి ఎస్‌జిటి పోస్టులో 152వ ర్యాంకు సాధించి, 68.33 నిష్పత్తిలో ఉద్యోగం సంపాదించారు. ఈ సందర్భంగా ఆయన్ను చర్చి ఫాదర్, సంఘస్తులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. పేదరికంలో ఉండి కూడా కష్టపడి చదివి, ఉద్యోగం సాధించిన ఆయన్ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ లూర్దుమాత విచారణ సహాయ గురువులు ఫాదర్ ఫ్రాన్సిస్, సంఘ పెద్దలు గొడ్ల నరసింహారావు, సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం



*తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త*

తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. గత నాలుగు రోజుల నుండి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లగడపాటి నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమోలు సర్వేశ్వరరావు, పసుమర్తి కృష్ణారావు, నంబూరి కనకదుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



*కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త*

అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి సర్వస్వం కోల్పోయిన ఉబ్బన జ్యానేష్ కుటుంబ సభ్యులకు ఆధివారం రూ. 32 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంబేద్కర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణంలో అమ్మవారు దర్శనం



*కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ సందర్భంగా ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పెద్దకాపు, పద్మావతి దంపతులు, రామిశెట్టి రామకృష్ణారావు, అనూష దంపతులు పీఠల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అర్చకులు సురేష్ శర్మ, చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, శివాలయం ఈఓ ఎస్‌విడి ప్రసాద్, పెద్దబోయిన లక్ష్మీనరసింహారావు, కమిటి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## లంకాసాగర్ పిహెచ్‌సిను సందర్శించిన తెలంగాణ హెల్త్ డైరెక్టర్





*పెనుబల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ బి. రవీందర్ నాయక్ సందర్శించారు. రోజు వారీ ఓపి, ఇన్ పేషెంట్ సేవల గురించి ఆరా తీశారు. ల్యాబ్‌లో జరుగుతున్న రక్త పరీక్షలు, డ్రగ్‌స్టోర్‌లో మందుల నిల్వల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఐపిలో చేరిన రోగుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా గర్భిణి నమోదులలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నందుకు సిబ్బందిని అభినందించారు. అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్‌ను వందశాతం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆశాలు, ఎఎన్‌ఎంలు, పర్యవేక్షణ సిబ్బందితో ఫీల్డ్ స్థాయి ఆరోగ్య కార్యక్రమాల గురించి చర్చించారు. ఆసుపత్రిలోని ఔషధ మరియు పూల ఉద్యానవనాన్ని పరిశీలించి, ఆరోగ్య సిబ్బందిని మెచ్చుకున్నారు. లంకాసాగర్ పిహెచ్‌సికి ఎన్‌క్వాస్ సర్టిఫికేట్‌ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుబ్బారావు, కల్లూరు డివిజన్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం, లంకాసాగర్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ సౌమ్య, సిహెచ్ఓ పూలమ్మ, పిహెచ్‌ఎన్. సుగుణ, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, పొట్టమ్మ, నిర్మల, బషీరుద్దీన్, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

*కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త*



కల్లూరు మండలం, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుగులోత్ రవీంద్ర-భావన దంపతుల కుమారుడు చి॥ నిహాన్ష్ అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్సూరు తండా, నోటి కృష్ణారెడ్డి, బాణోతు చందునాయక్, గుగులోత్ ప్రసాద్ నాయక్, వంశీ నాయక్, మాలోత్ అజయ్‌కుమార్ ు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# ఈ సారైనా వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్ళు జరిగేనా

**-ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్ళు**

**-అలంకార ప్రాయంగా నేలకొండపల్లి మార్కెట్ యార్డు**

*నేలకొండపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

పత్తి కొనుగోళ్ళు నిభందనల ప్రకారం ఆయా వ్యవసాయ మార్కెట్ యార్డులలో నిర్వహించాల్సి ఉండగా అందుకు విరుద్దంగా ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులో నిర్వహిస్తున్నారు. సిసిసి (కాటన్ కార్పోరేషన్ ఇండియా) వారు సైతం ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుల్లోనే పత్తి కొనుగోళ్ళు చేస్తున్నారు. గత కొన్నేళ్ళుగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ళు జరగడం లేదు. జిన్నింగ్ మిల్లులోని ప్రైవేట్ కాంటాల్లో తూకం వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తేమ పేరుతో కటింగ్ పెడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మార్కెట్ యార్డుకు తీసుకు వచ్చిన పత్తిని కొనుగోళ్ళు చేయడానికి వచ్చిన వ్యాపారులు ధర నిర్ణయించి తమ జిన్నింగ్ మిల్లులకు తరలించాలి. కానీ అలా జరగడం లేదు. గత కొన్నేళ్ళ క్రితం సిసిఐ వారు మాత్రం రెండు పర్యాయాలు ఇక్కడి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు రైతులు తీసుకు వచ్చిన పత్తిని కొనుగోళ్ళు చేసారు. మరి ఏమి జరిగిందో ఏమో కానీ, ఆతర్వాత ఇంతే సంగతులు. గత కొన్నేళ్ళుగా ఇక్కడి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్ళు లేక వ్యవసాయ మార్కెట్ యార్డు ఖాళీగా కేవలం అలంకార ప్రాయంగా






దర్శనమిస్తోంది. సిసిఐ వారు ఇక్కడి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించాల్సిన పత్తి కొనుగోళ్ళను గత కొన్నేళ్ళుగా ముదిగొండ మండలం లోని రెండు ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుల్లో జరుపుతుండటం విశేషం. మార్కెట్ యార్డులో కొనుగోళ్ళు జరిగితే వ్యాపారస్తులు పోటీ పడి ధరను పెంచి పత్తి కొనే అవకాశం ఉంటుంది. కానీ వాస్తవానికి అలా జరగడం లేదు. గతంలో కొన్ని జిన్నింగ్ మిల్లుల్లో తూకం విషయంలో తేడాలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. వ్యవసాయ మారె ్కట్ యార్డులో పత్తి కొనుగోళ్ళు జరిపేంచే విషయంలో వ్యవసాయ మార్కెట్ కమిటి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు సైతం లేకపోలేదు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ళకు అవకాశం ఉన్నా ఎందుకో సంభందిత అధికారులు చొరవ చూపడం లేదనే వ్యాఖ్యానాలు రైతుల నుంచి విన్పిస్తోన్నాయి. ఈ సారైనా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ళు జరిగేనా అనే విషయమై రైతులలో తీవ్ర సందిగ్దత నెలకొంది.

**-ఈ ఏడాది నుంచి పత్తి కొనుగోళ్ళు జరిపించేందుకు కృషి చేస్తా**

**-నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పత్తి కొనుగోళ్ళ కేంద్రం ఏర్పాటు చేసే విషయాన్ని రాష్ట్ర రెవెనూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్ధానిక 'ప్రభాతవార్త'కు ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్దే ధ్యేయంగా తాను పని చేస్తానని ఆయన చెప్పారు.

## మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య కేసు నమోదు చేసిన పోలీసులు

*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. యరకల అశోక్ కుమార్ (32) మద్యానికి బానిస అయ్యాడు. మద్యం మత్తులో ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని తల్లి యరకల కోటమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయికుమార్ ఆదివారం తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన గోపాల్ రెడ్డి



*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామంకు చెందిన ఉపాధ్యాయుడు భూక్య రాంబాబు సంధ్య దంపతుల కుమారుడు, కుమార్తె పంచె కట్టు, ఓణీల వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవుండ్ల రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్ సింగ్ తదితరులు ఆదివారం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిధంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయుడు రాంబాబు కుమారుడు, కుమార్తెను ఆశీర్వదించడం జరిగింది.

## ఆటో డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో ప్రమాదం





*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం పండితాపురం గ్రామ శివారులో ఆటో డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో ఆటో అదుపుతప్పి ఆదివారం ఫల్టీకొట్టింది. దీంతోఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురులో మహిళ రజియాబికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న అంబేద్కర్ యువసేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్‌లో వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి




*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

వాహనాల పై నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ అన్నారు. కామేపల్లి మండలంతాళ్లగూడెం గ్రామంలో ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిపై ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలపై నెంబరు క్లియర్ గా ఉండాలని లేని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి సురక్షంగా ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జడల రవి, ఆదినారాయణ, కానిస్టేబుల్‌లు రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన మిషన్ భగీరథ కార్మికులు



*అశ్వాపురం, అక్టోబర్06, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని రథంగుట్ట వద్ద నిర్మించిన మిషన్ భగీరథ నీటిశుద్ది కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో గతనెల రోజులుగా వివిధ రూపాలలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో శనివారం నుండి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. పండుగల ముందు పల్లెల్లో మిషన్ భగీరథ నీళ్ళురాక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటంతో స్పందించిన అధికారులు నాలుగు నెలలుగా పెండింగ్‌లో వునన వేతనాలను గురువారం లోగా మూడు నెలల వేతనాలు చెల్లిస్తామని ఆదివారం ఎస్ఇ తరపున డిఇ మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చి నిరవధిక సమ్మెను విరమింపజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఇచ్చిన హామీని అధికారులు అమలు చేయకపోతే మెరుపు సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ చర్చల్లో మిషన్ భగీరథ డిఇ మహేందర్‌రెడ్డి ఎఇ నితిన్ సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాయం నాగరాజు బొల్లు సతీష్ పాయం అనిల్ ఇర్పా లక్ష్మణ్ కార్మికులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసిన గాదరి కిషోర్

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*

తిరుమలగిరి లోని పాత గ్రామంలో శ్రీ దుర్గాదేవి కమిటీ ఏర్పాటు చేసిన దుర్గాదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్స వాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్‌కుమార్, నరోత్తంరెడ్డి, కందుకూరి బాబు, రాంమూర్తి గౌడ్, దయ యాదవ్, పాల్గొన్నారు.

## అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి



*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

దేవీ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా గోవింద్రాల బంజర, పండితాపురం కొత్త కాలనీ సెంటర్ లో ఏర్పాటు చేసిన గౌరమ్మకు నైవేద్యం సమర్పించి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిమగల అమ్మవారి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మహిళల అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆ దిశగా అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ సభ్యులు బొడ్డు లక్ష్మీనారాయణ, నరసింహ చారి, భీమా నాయక్, గోపి సత్యనారాయణ, గంగారపు సైదులు, గొడవర్తి రామారావు, గంగారపు అప్పయ్య, నాగరాజు, మేకల మల్లికార్జున రావు, భూక్య నాగేంద్రబాబు, కిషన్, ఉపేందర్, రవి, వీర నాగులు, రామ, శివాజీ, నగేష్, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాక ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరి సంజయ్‌కుమార్



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఈఎస్ఐ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు శిక్షణ, ఫ్యాక్టరీల ప్రిన్సిపల్ సెక్రటరి సంజయ్‌కుమార్ ఆదివారం సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ, టీఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనెల రామారావు, కనకమేడల హరిప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సారపాక ఈఎస్ఐ పరిధిలో గల దాదాపు 30 వేలకు పైన కార్మికులు ఆధారపడి ఉన్నారని, సారపాకలో ఈఎస్ఐ శాశ్వత బిల్డింగ్‌ను పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టాలని, 24 గంటలు వైద్యసేవలు అందే విధంగా వైద్యులను ఉంచాలని, అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, భద్రాచలంలోని ప్రముఖ ఆసుపత్రులకు అనుసంధానం చేయాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు వివరించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఉర్లుగొండ వీరన్న, ఇతర కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# గర్భిణీ మృతి

-వైద్యసిబ్బంది నిర్లక్ష్యమే అంటున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు

-దుమ్ముగూడెం పీహెచ్‌సీ వద్ద ఆందోళన బాట పట్టిన చింతగుప్ప గ్రామస్తులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ఏజెన్సీలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు మారుమూల గ్రామమైన చింతగుప్ప గ్రామానికి చెందిన ఉయికా సమ్మక్క (30) అనే గర్భిణీ పురిటి నొప్పులతో దుమ్ముగూడెం పీహెచ్‌సీకు వచ్చి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతగుప్ప గ్రామానికి చెందిన ఉయిక సమ్మక్క అనే గర్భిణీ మహిళకు పురిటి నొప్పులు రావడంతో ఆదివారం ఉదయం దుమ్ముగూడెం పీహెచ్‌సీకు కుటుంబసభ్యులు తీసుకుని వచ్చారు. పీహెచ్‌సీలో సిబ్బంది ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించి సాధారణ డెలివరీ కోసం వేచి చూడాలని సమయం పడుతుందని తెలపడంతో ఆసుపత్రిలోనే ఆమె ఉన్నది. ఎంతకు ప్రసవం కాకపోవడంతో భద్రాచలం తీసుకుని వెళ్ళాల్సిందిగా ఆసుపత్రి సిబ్బంది గర్భిణీ సమ్మక్క కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో 108 ద్వారా భద్రాచలం తరలించగా అక్కడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సమ్మక్క మృతిచెందింది. మృతురాలు సమ్మక్కకు మొదటి కాన్పుగా అమ్మాయి పుట్టి చనిపోగా, రెండవ కాన్పు మరొక అమ్మాయికి జన్మనిచ్చింది. మూడవ కాన్పు కోసం దుమ్ముగూడెం పీహెచ్‌సీకు రాగా సమ్మక్క మృతిచెందిందని గ్రామస్తులు తెలిపారు.

-వైద్యసిబ్బంది నిర్లక్ష్యానికి తల్లి, బిడ్డ మృతి



దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తన కూతురు, కడుపులో ఉన్న బిడ్డ మృతిచెందిందని మృతురాలి తల్లి నూపా లక్ష్మి, భర్త కృష్ణ, పలువురు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆదివారం ఉదయం డెలివరీ కోసం ఆసుపత్రికి తీసుకుని వస్తే అంతా బాగానే ఉంది. డెలివరీ కోసం ఉండమని వైద్యసిబ్బంది తెలిపారని, ఇక్కడ వీలు కాదని, భద్రాచలం తీసుకు వెళ్ళమని పంపిస్తే తల్లి, బిడ్డ బ్రతికి ఉండేదని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కేవలం వైద్యసిబ్బంది నిర్లక్ష్యం మూలానే తాము ఆ భార్యను కోల్పోయామని భర్త కృష్ణ ఆరోపిస్తున్నాడు.

-దుమ్ముగూడెం పీహెచ్‌సీ ముందు ప్రధాన రహదారిపై గర్భిణీ కుటుంబసభ్యుల ధర్నా

మృతిచెందిన సమ్మక్క కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె మృతికి కారకులైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మృతురాలు సమ్మక్క కుటుంబసభ్యులు, గ్రామస్తులు ధర్నాకు దిగారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ ముందు ఉన్న భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. అప్పుడే సమ్మక్క మృతదేహం భద్రాచలం ఏరియా ఆసుపత్రి నుంచి అంబులెన్స్ ద్వారా స్వగ్రామం చింతగుప్ప తరలించడానికి వెళ్తుండగా ... వాహనంలో ఉన్న మృతదేహంతో ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ధర్నా జరిగే ప్రాంతానికి దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు తన పోలీసు సిబ్బంది తో వచ్చి ఆందోళన కారులతో మాట్లాడారు. సీపీయం పార్టీ నాయకుడు యలమంచి వంశీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, చింతగుప్ప గ్రామ పెద్దలతో సీఐ మాట్లాడారు. జరిగిన ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారికి నచ్చజెప్పారు. సుమారు గంట పాటు రాస్తారోకో, ధర్నా నిర్వహించిన ఆ గ్రామస్తులు దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించారు.

-పీహెచ్‌సీ వైద్యాధికారిని ప్రభాతవార్త వివరణ కోరగా ..

చింతగుప్ప గ్రామానికి చెందిన ఉయిక సమ్మక్క మూడవ కాన్పు కోసం ఆదివారం దుమ్ముగూడెం పీహెచ్‌సీకు వచ్చారని, మూడవ కాన్పు కాబట్టి కాన్పు సులభంగా అవుతుందని ఆసుపత్రి సిబ్బంది కొంతసేపు ఆసుపత్రిలోనే ఉంచామని, వైద్యపరీక్షలు నిర్వహించగా సాధారణ స్థితిలోనే ఉందని, కాన్పు కాకపోవడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశామని, ఇందులో తన సిబ్బంది నిర్లక్ష్యం ఏమీ లేదని వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

చర్ల, ప్రభాతవార్త :



చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2002-2004 ఇంటర్ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అపూర్వ కలయికలో 20 యేళ్ళ ఇంటర్ చదివిన విద్యార్థులు అప్పటి మధుర స్మృతులను పంచుకున్నారు. ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని వారు చదివిన సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రోజంతా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుదర్శన్, తిరుపతి, వీరన్న, అమ్మిన శ్రీనివాసరాజు, మల్లెల శ్రీనివాస్, కృష్ణమోహన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకారంలో కరుణించిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

-ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకారాలలో దర్శనమిస్తుండగా ... ఆదివారం గజలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని గజలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం శ్రీరామాయణ పారాయణం, అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకస్వాములు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, కోటి హరికృష్ణ, భరద్వాజాచార్యులు పాల్గొన్నారు. అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## కష్టపడి చదివి అనుకున్న లక్ష్యం సాధించిన విద్యార్థిని

-ఎంబీబీఎస్‌లో ప్రభుత్వ సీటు సాధించిన కేశవపట్నం గ్రామ విద్యార్థిని వేముల తనూజ

-తనూజను అభినందించిన పలువురు ప్రముఖులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



చిన్నతనం నుంచి చదువుపై మక్కువతో తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు డాక్టర్‌గా జీవితంలో స్థిరపడాలని కృతనిశ్చయంతో విద్యలో రాణించి మెడికల్ సీటు పొందిన వేముల తనూజను పలువురు అభినందిస్తున్నారు. దుమ్ముగూడెం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ వేముల వెంకటేశ్వరరావు కుమార్తె వేముల తనూజ ఇటీవల నీట్ పరీక్షలు రాసి ఉత్తీర్ణురాలై మొదటి విడత కౌన్సిలింగ్‌లోనే ఎంబీబీఎస్ సీటును సాధించి పలువురు మన్ననలను అందుకుంటుంది. ఈ ఏడాది విడుదల అయిన నీట్ ఫలితాల్లో ఆలిండియా లో 3746 స్టేట్ ర్యాంకును సాధించి సంగారెడ్డిలోని జీఎంసీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటును పొందింది. చిన్నతనం నుంచి విద్యలో రాణిస్తూ తల్లిదండ్రులు, సూచనల మేరకు విద్యపై శ్రద్ధతో చదువుకుంటూ ఉపాధ్యాయులు స్నేహితుల మన్ననలను పొందింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చైతన్య స్కూల్, ఇంటర్ కేఎల్ఆర్ కాలేజీలో చదివి తల్లిదండ్రుల సూచనల మేరకు సంవత్సరం పాటు నీట్ పరీక్షలు హాజరయ్యేందుకు లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంది. ఇటీవల విడుదల అయిన నీట్ పరీక్ష ఫలితాలలో ఆలిండియా ర్యాంకుతో పాటు మెరుగైన స్టేట్ ర్యాంకును సాధించడంతో ఎంబీబీఎస్ సీటు పొందింది. తన విజయం లక్ష్యం వెనుక తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని, చిన్ననాటి నుంచి తల్లిదండ్రులు,కుటుంబసభ్యులు కన్న కలల కోసం కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటును సాధించగలిగానని, ఎంతో సంతోషంతో ప్రభాతవార్తకు ఆమె తెలిపింది. దుమ్ముగూడెం మండలంలోని చిన్నగ్రామమైన కేశవపట్నంలో జన్మించి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల వేముల తనూజను పలువురు ప్రముఖులు, బంధువులు, స్నేహితులు అభినందిస్తున్నారు. డాక్టర్ కోర్సు పూర్తి చేసి ఏజెన్సీ వాసులకు తనూజ వైద్యసేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు.